The Fir

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడు

సం॥చందా రూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 24-9-1934

103477

ప్రాతపత్రికకు
వెల ప్రత్యేకము

సంపుటము ౬ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ భాద్రపద బ॥౧ సోమవారము ౧౯-౧౨-౪౩ఫ. { సంచిక ౩౫

ప్రకటన

సర్కారాలీ మోటరుకారుల ఖానూను ననుసరించి ౧౩౪౪ ఫసలీకి మోటారునడిపించు లైసెన్సులయొక్కయు, మోటరు కిరాయలయొక్కయు మొఆయన ౧ అజూరు ౧౩౪౪ ఫ. నుండి ౩౦ అజూరు ౧౩౪౪ వరకు సాగగలదు. కావున మోటారుబండ్ల యజమానులు తమయొక్కయు, తమడ్రైవర్లయొక్కయు లైసెన్సులను తిరిగిపొందుటకు కిరాయకొరకును, మోటారు బండ్లు మొఆయినాకు ఏర్పాట్లు గావింపగలరని నమ్ముచున్నాము వివరములు వేరే ప్రకటింపబడి పంచబడును.

ఇట్లు
మదదుగారు కొత్వాలిబల్ద.

...యబడినవి. [illegible] యొక్క [illegible] ... కవిత్వము ... వర్ణింపబడి ... వారిచే రచి ంచినవారుగా గనుబడుచుండెను.

శ్రీకృష్ణ శతానందీయము

... సముల పద్యకావ్యము. కవిపూర్వల్క గో ...టి వేంకటాచార్యులు. కవి తన వంశవృత్త ...టి శబ్దమునకు గల ప్రతిపదార్థ దాలాంకర నిచ్చిన వ్యుత్పత్తి నే మరల ... చెప్పినాను.

శివగంగ క్షేత్రమున వెలసిన ... తనయీగ్రంథము నాదైవమునకే అంకితము గావించినాడు. కవిత అంత ప్రౌఢమైనది గాదు. ౧౦౦ సంవత్సరముల క్రింది కాకవి యుండియుండును. గ్రంథము మూడాశ్వాసములు. గద్యము, ఇది శ్రీమద్వేంకట లక్ష్మీనృసింహాచార్య ప్రసాదలబ్ధ కవితావిచిత్ర పూర్ణల్యసగోత్ర పవిత్ర వేంకటాచార్య పౌత్ర కుమార వేంకటాచార్య పుత్ర మరంగంటి వేంకటాచార్య ప్రణీతంబైన శ్రీకృష్ణ శతానందీయంబునందు సర్వము తృతీయాశ్వాసము;

ఈప్రతి కోకయుక్ నామ సంవత్సర మార్గశిరబ౹౧౩ శనివారం శేషం రంగస్వామి స్వహస్తము వ్రాసుకొనెను. అనగా ఈ పటి క్రింద వ్రాసిన ప్రతి, వ్రాత శుభ్రముగా అందముగా నున్నది.

వ్రాతప్రతులు

... కృష్ణదేవరాయాంధ్రభాషానిలయములో నుండబడినవి.

నం. ప. సం.

ప్రయోగము

న]

వ్రాత చక్కగానున్నది. గ్రంథపాతము లేవు. ౫౦... మొదలుకొని ౫౫ పుటలవఱకు సమగ్రముగా గ్రంథము లిఖింపబడెను. తాళపత్రగ్రంథము. ఒక్కొక్క అక్షర మొక్కొక్క వైపునకు అలుపరిత్వమగుచొప్పున వ్రాయబడెను. ఇందు జయదేవమహీపాలుడు ప్రశంసింపబడెను. కొందఱు అను కవిచే నీగ్రంథము రచియింపబడినది. ఇందు విరాటపర్వము నుండి భారతకథాభాగమును ప్రబ్ధావముగ దీసికొని అర్జునపరాక్రమము వర్ణించబడినది. తెనుగులిపి

చరిత్రాంశములు

అస్తి ప్రశస్తి పహితః శ్రీమాన్ జయదేవః
అర్థి ప్రత్యర్థి లక్ష్మస్య పరాఙ్ముఖ చేతసం.

* * * *

సత మహతా ప్రసాదేన రంగ మంగళేం సర్వంసమాదిశత్.

* * * *

కులం కవిమునేన నే ప్రతొప్యత్ర సరస్వతీ
సం శితయాస ఖ్యాతి వనితా తం మధురాగిరః.
తత్రా ధనమసాఖ్యాయో నారాయణ సమాహ్వయః
జితవాది సమాగ్రాసః ప్రాంజా దీక్షరాభిధాం
కృత సప్తసహాస్త్రోయచ్ఛతోష్యథయం భూతగణో యయోగినః.

విజయమండల భేద తంకితో ... మేకస్య రహో భూద్యతః
... శుక్లపక్షస్య నాకొమాయస్యతః
ఇయ వీశాం ప్రసిద్ధ ... కిష్యకొనేష నాపరాం
త ... కొంతణో నామ ... గుణవత్సలః.
... వివ్యాయాం యస్య జీవ్య విరాజతే
తేనకృతో ధనంజయవిజయో నామవ్యాయోగ ... లేఖ్యః
గ్రంథాంతమందు.—
ఇతి ధనంజయ విజయో నామ వ్యాయోగ స్సమాప్తః
జయదేవ స్వయుత్కీర్తి ... తామాలి
సమ్యా యోగ ముమంచుకే శ్రీనీశ్వరనాచకం
శరతం దురితం మంత విసం దీనజనావి ప్రాప్త
జయదేవమహీపస్య విక్రమోమమస్త్వలకః
లేఖకుని విషయము —
శ్రీకొట్టలారి వంశ్యః ప్రతో ... విజ జనార్థే ... యమః
శ్రీమాన్ ధనంజయస్య వ్యాలేఖీ న్విజయమేష జయతంవః

అర్థచిత్రమీమాంస

అలంకారగ్రంథము. అసంపూర్ణము. నాలుగుఉల్లాసములున్నాయి మాత్రమే కలవు. గ్రంథకర్త పేరు ఎచ్చటను చెప్పబడలేదు. ధనంజయవిజయవ్యాయోగముగా వ్రాసిన ప్రసక్తమునందే యిదియు వ్రాయబడినది. ఇందు కావ్యలక్షణములు, నాయికా నాయకభేదములు, అలంకారములు, కావ్యదోషములు, విపులముగా చర్చింపబడెను. ఈ నాటకమునకు పూర్వకవుల గ్రంథములనుండి శ్లోకములు గైకొనబడెను. కొన్నిగ్రంథనామములు మారింపబడినవే ... న వ్రతమునందు ఇట్లు వ్రాయబడియున్నది.

అథార్థ చిత్రమీమాంసా యమ దేశ్యమీమాంసలా
అనామయంతితిష్ఠాంశో కర్తేంగుత వమార్థకః

ఇటులే కృత్యాదియందుగూడ గంథనామము చెప్పబడినది. లేఖకుడు ధనంజయవిజయవ్యాయోగ లేఖకునితండ్రి యనుటకు సాధకమగు లేఖకోక్తి

శ్రీపార్థసారథి దయోదయమానసోద్య
వ్యాసాన్వయ ప్రసూత ధ్వజయసారథి ధీరవర్యః
శ్రీధ్రాతీ కుమారమోవలి లేఖనుఃప్రా
కే వ్యా లేఖితిం? అందమను శుభ్రాయవా ద్యాః
విలంచిరా కొప్పన్యక్ష జయపు లేఖితమయా
సంతతి రక్షితం మంతుం తుంతు మర్త్యంతు సంతతం
గ్రంథము ౧ నుండి ౩౫ పటముల ప్రతిములు తమనగా గలవు. ౫౫ నుండి ౧౦౩ టపసవముగాగలవు. గ్రంథాం తమున "ఇతి చతుర్థోల్లాసః" అని కలదు. లిపి ప్రశస్తముగ నున్నదికాని క్రిమిదష్టభాగములుగలవు.

కొలిపాక మహాత్మ్యము

గ్రంథము ద్విపదకావ్యము. గ్రంథము సమగ్రముగా నున్నది. గాని కొన్ని పుటలు క్రిమిదష్టములు పఠింప వీలుగా నున్నవి. కొన్ని తాళపత్రములొక్కొక్కటి పడియున్నవి వ్రాతఅంత పరిశుభ్రమైనదికాదు. వ్రాతిదోషములు విశేషముగా గలవు. ఇందు కొలనుపాక క్షేత్రముయొక్క ప్రశస్తి, అచటి శివక్షేత్రముల, సోమనాథుని మహాత్మ్యము, భక్తుల చారిత్రములు మొదలగు కథలు సుబద్ధశైలిలో గ్రంథకర్త వర్ణించినాడు. కవిత అంతగా పటిమగలదికాదు. గ్రంథకర్త ... గంగాహ్వయుడు గ్రంథకర్త తనముప్రోత్సహించి గ్రంథము వ్రాయుమనినవాని గూర్చి యీ క్రిందివిధముగా నవతారిక లో చెప్పినాడు.

* * * *

కలియుగ మారట కైలాస మనగ
పలుదెరంగుల వెడపలి మకమందు
వరశివ్య సంఘంబు వరుస విమయేశ

* * * *

* * పలికె

వానికెక్కిన శివ రహస్యంబునందు
శ్రీకి దక్షిణ కొశినాణరంగు
కొలిపాక మహాత్మ్యంబు కొమరొప్ప
ప్రేమతో రచియింపు

* * * *

గుణకరజాతుండు గుణపదధ్యాన
వరపుణ్యనామాక్షి వైశ్యరత్నంబు
విశ్వవైనరాపెట్టి వీరభద్రయ్య
వివిధభంగులఁ బెక్కు విభవంబులోడ
శివభక్తులకు తాను చెలంగొందఁజేసి
శివయోపచారుడై విభూతివిడిము

* * * *

* * మా మందముమంచి

* * * *

రవికులు జంగమ రాజశేఖరుడు
విశదమైన వెన్నెల్లి వంశజుడు
వరలోక పూజితుడు నాగయ్యయసు
తరుణిమణి సోమాంబ తనయుల గాంచె
సంబయ్య యను మహా సద్గుణలదు
గంభీర లింగాంబ గలను తనెడి
అకొంభుజిలంగని కనుటమ్మేడైన
వానికెక్కిన పుణ్య వంశవర్ధనుడు
భావజ్జోసు వీరభద్రుడనువాడు
ఆవీరభద్రుని కవిశ్రేష్ఠవతి యు
అరివ పద్మినిజాల ధర్మపత్నియై
మగువరత్నంగలైన మల్లాంబికయును,
పెక్కునోములు నోచి ప్రియముతో గన్న
చక్కని తనయులు సరసులు మువ్వురు
చిక్కిపతీనుండు చెన్నమల్లయ్య
అతనికి అనుజుండు సగుణోరుసుడు
అట్టివారలకొలై ఆత్మీయ మొండి
గట్టిగా భక్తికి కుదురైనవాడె
పరవాదసంహారి బసవశాస్త్రిచణుడు
విశదఖ్యాతిచే వీరైనవాడ
గణుతింప చిత్రాను గంగాహ్వయుండ

* * * *

పరమాత్మ శ్రీవీరభద్రునిపేర
అంకితంబుగఁ జేసి

పై వీరభద్రయ్యయను వైశ్యుడు గ్రంథకర్తను ప్రోత్సహింప చిత్రాయగంగయ్య యను కవి వీరభద్రాంకితముగా వివ్యావి రచియించినట్లు పై యుదహరించిన భాగమువలనఁ దెలియుచున్నది. ఇది శివపురాణమందలి కథాసంకలనమని గ్రంథకర్త చెప్పుచున్నాడు. నాలాపు ౧౦౦ం పేజీలమీద

... అనంగ మంగళము

[సంస్కృతము]

ఇదియొక సంస్కృత భాణము. కవిత రసవత్తరముగా నున్నది. గ్రంథము సమగ్రముగా ౫౫ పుటలలో చక్కగా వ్రాయబడియున్నది. శ్రీరంగములోని రంగనాయకుల ఉత్సవము అచటి విలాసినుల విహారములు వేశ్యల వర్ణనములు విటవిటుల వర్తనలు శృంగార భూయిష్టముగా వివరించబడినవి. వేశ్యకు గావ్యేతికను పెట్టుటతో బస్సాంతము ముగిసియున్నది.

గ్రంథకర్త తనపుగూర్చి గ్రంథారంభమునందీక్రింది విధముగా వ్రాసికొనియున్నాడు.

శ్లో. అండాశోక వంశజః కలిదియం......
శ్లో. శ్రీశైల పూర్ణనిరుపాధి సంప్రదాయ
నిర్వాహకప్రకల శాస్త్రాది చారదక్షః
అస్మాకం యథార్థకవితాశ్రీకనిపాకభ్యః
శ్రీమాన్యాస పురిసుందర దేశికేంద్రం
యస్యాశిలిక్మతార్థ త్రిభువన
విదితపోదరే ప్రాణనాథః
శ్రీమాన్ శ్రీశైలపూర్ణ ప్రథిత
గుణగణోయస్య పైతృష్వసేయః
అండాళిత్యాద రేణ ప్రముదిత
జగతాం ప్రాపాయం రంగనాథ
సస్య శ్రీహస్తి నాథాభిధ విబుధ
మణేరేక జాతోస్య భాణే

* * *

ఖ్యాతిస్వం ప్రతినర్తిస్స
జయతి శ్రీసుందరాఖ్యః కవిః
తావ్యేనతే నాళిహితం...

"శకుంతల"


అను తెలుగు "టాకీ" (టూకీ వారి నాటకము నా భాగములు వెల రూ 3/— మాత్రమే.

(F. T. 33—34—F. T. 33—36)

—:o:—

మహాకవి కాళిదాసుచే రచింపబడి, నేటికిని సాటిలేని నాటకముగా ఖ్యాతిగాంచినటువంటి శాకుంతలమును ఆంధ్ర భాషయందు అనుభవజ్ఞులైన నటులచే నాటకము రికార్డులందు ప్రకటించియున్నాము. ఇందు మనోహరములైన శ్లోక పాటలును పద్యములును, ఇంకా రంగమునందు పలుతావుల అత్యాశ్చర్య కములగు ధ్వని విశేషములును ఈ నాటకమునకు వన్నెదెచ్చు చున్నవి. దుష్యంతుడు సపరివారమై ఆకావ్యవనము వేటాడుట ప్రథమ సంభవము గోలాహలముతోఁ శకుంతల కణ్వాశ్రమము విడిచి పోవునప్పుడు ఆశ్రమమునందలి జంతుజాలముచేయు ఆర్తనాదము చేయుటయు ఈ మొదలగు ధ్వని విశేషములను విని తీరవలెను. ఆంధ్ర గృహస్థులు తమ విశ్రాంతవేళల యీ పరమ పవిత్రత చరిత్రమును వినవినను ఆకర్షితులుటకై ఉద్దేశింపబడిన యీ నాటకపు పెట్టెను తప్పక కొని ఆనందింతురు గాక.

ఎ. జి. చిమలిగె,
గాలిగూడ, హైదరాబాదు (దక్కన్



...తేనము

పత్రికల...

సోదర సోదరీమణులారా! అభివృద్ధిని పొంది నిజాం రాష్ట్రమందు! యేమి యొనిమిడి చిన ఆంధ్రసోదరసోదరీమణులు, ఉర్దూభాషకు శ్రమము అమూల్యమైన నా సాయి పన్నిగిరి పన కతో పరిపక్వ యాంధ్రమును మరల లేకెత్తిం పకొత్తమ్మసముల సెన్నైనియే కమపుచిట్టె వారు బుధవారం పత్రములు ప్రోత్సాహము కల్పించి, ఈ తేది సాయి పత్రికకు, అస్పృశ్యతాప్రమాదమునకు తెలుగు దేశ కొరాటమి తెలుగువారికి చక్కని తేటతెలుగులు సమాకూర్చు ఉర్దూరాష్ట్రమును కలుగజేసి, యిదియదియనాదరియు లేకో ప్రపంచమునందు కొలవాలమును గోల్కొండించి చక్కనికెనె స్పష్టిముక్తి సేటికలకించు దినపత్రికగా సంతరియను తెలుగునా యాంధ్రసోదరసోదరీమణుల అభ్యున్నతులకు దుటమాడి రణచెప్పుటే తెలియుచున్నందుకు ఆందమునందు సభల నిర్వహించుటకు ప్రోత్సాహము, ఎన్ని సభలు జరిగిన పత్రికలందు జరిపెడిసభలలో ఎన్నదనెను. గొప్ప వ్యయప్రయాసకోర్చినవి. ఆట్టిపరిస్థితి కొనియే స్వేచ్ఛసంస్థలు పత్రికలవలన ఏర్పడుటకున్నదిని అయ్యున్న యొక్క తెలుగుతత్వ్య నాయకులు ఉన్నత వంతులమయ్యె దము గాని యాంధ్రులమన్న ప్రకట పత్రిక సంపాదకుల వంశపారంపర్యము గావలసిన ప్రోత్సాహము పొందినవలన నో, విద్యాసంపత్తిపంచవర్షంకై హీనివల్లనో, సుమారు ఇరువది యందరు పదమాడి యింతవరకు పెద్దయెత్తుగా సాగుచున్నది. ఇంతమంది పత్రికాదారులు, ఇంతమంది దేశముఖదేశపాండ్యాలున్నను ఒక తెలుగుదినపత్రికగాని యీరాష్ట్రమునుండి వెలువడుచుండుట విచిత్రము. పై ధనవంతులలో మాటకేపదిమందికైనా తెలుగు పత్రికాచందాదారులుగాలేరని చెప్పుట అతిశయోక్తికాదు. ఇందులో, చందాదారులు కానివారు ప్రక్క తెప్పించెడియే స్వల్పవేతనములు ఉద్యోగిదగ్గర, కొత మెట్టెపనివాండ్లను పదిమంది మాత్రమే తెరిపు ప్రకృతి తెప్పించి చదువుకొని పత్రికను తప్పక చూచుచుంటారు. వారు నెలకు విద్యాభివృద్ధికొరకుగాక పోయినను వింతలు వినోదములకొరకైనను, ఒకప్పుడు గ్రామములోని ఒక డాక్టరుగారుండువారు ఇతడిప్పుడు ఎ.బి.సి.డి. యన్న యై. జడ్ వరకు పట్టాలు పొంది నౌకరీలు దొరకక స్వతంత్ర ప్రాక్టీసులో భుక్తి గడవక పల్లెలందు పట్టణములందు ఎక్కడో నౌకరు బట్టలను బ్రతుకుటకు ప్రయత్నించెదరనున్నారు. ఇతనికి పదేపదే ఒకరి సహాయమేమాత్రమో జరుగుచుండెడిదొ కాని, "ఏమండి డాక్టరుగారు! పత్రికలేమియు తెప్పించరు! పేషెంట్లు లేరుగదా! యెట్లాగుగడుచుండి." అని వారు అప్పటికప్పుడు పేరి, డాక్టరుగారు యిట్లు జవాబిచ్చేవాడు. "సార్! ఈ విధవ తెలుగుపత్రిక అంతగా రుచించదండి!" అని...... "ఊ, పోనీ తెప్పించుదూ, మేమైనా చూస్తాం." అనేవారు పెద్దమనుష్యులు. పాపము డాక్టరుగారికి నొప్పిచెక్కిలు దాటించినది. పిల్లపాలకు తగ్గించి డాక్టరుగారు ఆంధ్రపత్రిక తెప్పించారు ఇక యేమనివారికి. డాక్టరుగారికి పేషంట్లు లేరన్నచింత తీరకపోయినను ప్రాముఖ్యవిచింత తీరిపోయినది. ఎందరో ధనసంపన్నులుగా గ్రామములో యుండియుండక వాలుగు మైళ్లదూరమైనను తమ్మిప్పుచెప్పులతో నడచివచ్చి ఒకరి పత్రిక చూచుచుండెగా అవకాశములేని కొందరు చదువరి జనసంఖ్య యిట్లుండినదుండెడిది. ఇట్టివారివలన పత్రిక అభివృద్ధికనము గాక అవుచున్నదా చెప్పగలరు?

సోదరీమణులకు ఒక చిన్నవిన్నపము:—

ఈ నిజాము రాష్ట్రమునందు ఎందరో జమీందార్ల భార్యలున్నారు. భూస్వాముల భార్యలున్నారు. వీరందరు చదువుకున్నవారు కాకపోయినను కొన్నిపదముల మంచియైనను పత్రికలు చదివి గ్రహింపగలవారున్నారనుట సందియము లేదు. మీరందరును గోల్కొండపత్రికా కార్యాలయమును చూడియో లేకమరియొక నూతనపత్రికా కార్యాలయమును స్థాపించియో యొకవారపత్రిక వనకొరకు స్త్రీలుపాడెడి వ్యాసములకొరకు యేర్పాటుగునట్లు చేయుట ముఖ్యము. తనదని జాతియందు తాడులే నీతి మరియొకటినిచక్కబెండించియున్నట్టు గాకనక యొకపత్రికయుండె మనవారు తెల్గుయనియెడి వ్రాసుకొనవచ్చు. పురుషులకొరకేర్పడిన పత్రికలలో మనవారు ఏరాయించిన చదివి కన్నీటికొక్క లాభమేమంత లేదను. మనమొక్కాక పత్రిక చందా యేటాసుర ఫేస్ పౌడర్లు, పెదవులరంగులు, తలనూనెలు, బొట్టిబిళ్లలు, బ్రూచీలు ప్రొవ్వున్న పరదేశములనుండి ద్రవ్యములో కొంతకాల కొంత లోకు. ఇతర దేశములయందు లక్షల స్త్రీల చందాదారులు పత్రికల పోషించుచున్నారు. ఆమెరికాయందలి స్త్రీలు సంబంధించిన పత్రికకు ముప్పదిలక్షల చందాదారులు గలవు

జనతా వారికి స్వతంత్రము కొరవడిన మూడు వందల చందాదారులైనా లేక హీనతకు చాటుకటనా! ఎ. సీతమ్మ. క్యాతూరు.

(నిజాంరాష్ట్ర) తృతీయాంధ్ర మహాసభ

మా ఖమ్మంమెట్టునందు యీలాటిసభలు ఇంతవరకు జరుగలేదు. సభలంటే ఏమిటో తెలియక సమయము సోమరులుగా పడియున్న మాకు ప్రజాహిత సభలు పోల్చుకొను వల్ల మ. ఘ. వ. శ. నిజాం ప్రభువుగారి ఆజ్ఞాపించిన మహాసభను ఖమ్మంనందు జయప్రదముగ జరిపించి మా దరకసోదరులకు ఎక్కువ మేలుగలిగింతురని నమ్ముచున్నాము. ఇది చాల గొప్ప కార్యము గనుక అహ్వానసంఘసభ్యుల మీదనే యీభారమంతయు వదలక మన తరకసోదరులు తమ శక్తి కొలది తోడ్పడెదరని ప్రార్థించుచున్నాను. వ్యయప్రయాసలకోర్చి యిట్టి మహాకార్యము చేయబూనిన కార్యకర్తలకు నా వందనశతంబులు

ఇట్లు
విన్నవించు విధేయుడు
సుప్రా
(ఖమ్మం పురవాసి)

దొంగలు జాగ్రత్త!

నిజాంరాష్ట్రాంధ్రులకు హెచ్చరిక

మ. ఘ. వ. నిజాం ప్రభువర్యులవారి కృపావిశేషంబున అనుజ్ఞపొందబడిన సంకల్పసిద్ధమగుచున్న తృతీయాంధ్ర మహాసభకు, నాయకుల కృషిఫలితముగ ప్రభుత్వాజ్ఞ లభించియుండెను, అంత అన్నివిధముల ప్రశాంతమైన ఖమ్మంమెట్టు తాలూకా నివాసులు, ఇట్టి మహాసభను వరకు జరుపుటకై ఆహ్వానసంఘము యేర్పరచి, విశిష్టమైనసభ కార్యనిర్వహణమునకై పరిసంస్థానముతోను, మరియు తాలూకాలతోను, చందాలు ప్రోగుచేయుచుండిరి. ఇది కనిపెట్టి, స్వప్రయోజనము కొరకు సభ్యులు పంపాదించుచున్న విశ్వసించి తమాము ఆహ్వానసంఘమువారి శిష్యులు, నాయకు వినయమును కతుకుదును ఆంధ్రసోదరులను మోసగించ బయలుదేరినారు తెలియుచున్నది. కనుక, ఖమ్మంమెట్టు ఆహ్వానసంఘముచారి అనుజ్ఞాపత్రములేక ఆంధ్రమహాసభ పేరిట చందాలు వసూలుచేయుటకు వచ్చిన దొంగల వలలోబడక జాగరూకతతో మెలగుచురని విన్నవించుకొనుచున్నాను.

ఇట్లు, విధేయుడు
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు
(కేంద్రసంఘ ప్రచారకులు)

కాపుసంఘమునకు బహిరంగలేఖ

మ. రా. రా. శ్రీ పి. ఏ. నారాయణస్వామి, కాపుసంఘ కార్యదర్శి గారికి —

ఆర్యవర్యా,

గోలకొండపత్రిక నవ సంపుటము, 33 వ సంచికలో గల వ పుటలో "కాపుసంఘ కార్యనిర్వాహకుల ఎన్నికలు అను శీర్షికతో తామొక వార్తను ప్రకటించిరి. యున్నారు. ఈ కాపుసంఘముమునుగూర్చి నాయకుల క్రిందిసంశయములను మీరు తీర్పగలరని ప్రార్థన —

[౧] కాపులనగా వ్యవసాయముచేసి జీవించువారనియా? లేక కొన్నికులములకు ఆదియొక పేరుమాత్రమేనా? అవగా వ్యవసాయము చేయునివారు కూడ మీ అభిప్రాయ ప్రకారము కాపులలో చేరుదురా?

[౨] ఇతరవృత్తులవారుకూడ కాపులలో చేరుతారో, కాపు అనునది కులనామమాత్రమే యగునో, కాపులలో ఎన్ని యే తెగలు గలవుకదా! అన్ని తెగలవారును మీ కాపుసంఘములో సభ్యులుగ చేరవచ్చునా? మోటాటికాపులు, మనాని కాపులు, మున్నూరు (మున్నూరు) కాపులు, తోటబలిజలునుడ మీ కాపుసంఘ సభ్యత్వమునకు అర్హులా!

యస్. సత్తయ్య
జె. ఆంజయ్య

గోలకొండ కవులసంచిక

శేషాద్రిరమణకవులు

గోలకొండ కవులసంచిక తెలుగరిందు ప్రయత్నము చాల ఉదారమైనది. గతం సలిండి ఆంధ్రవాఙ్మయ సేవ యుగేర్వాణవాణీ సేవయుగాపించిన భాషాపోషకులను వారలీరాష్ట్రమున పెండర్లున్నారో తెలిసికొనుట రాష్ట్రములోని బాలభాగములతో పరిచయముగల మావంటివారికి కష్టము గనున్నది. వారొప్పత్రికలను సేటిదాక్కయా చెలవమును కలిసికొనజాలక గ్రామతకణముల్లగ కవులీరాష్ట్రమునందు బలు ఆపులుగలరు, వారివారిగ్రంథములు కెతను ప్రకటనములు దక నివాకనోమాల్మములుగా నున్నవి. ఉదాహరణము కిన్కొండను దంగరాజు కీవలావులు సొపురము నివాసిగను చిమ్మపుకి సంపత్కగములు కొరకు వాయునకవి ప్రబంధకవుల, కవిత్వ, విత్వములతో దేశికవిలేపోను పాండిత్యము పితను జాలకమై మైపని దురదృష్టవశమున గ్రంథములు ముద్రణము కాకయుండ యుక్కవిగతించెను. దక్షిణగందము బరలోకగతుడయ్యెను ఆనాధలగు స్త్రీల స్వాధీనములోనున్న యీ గ్రంథముల యుంతయు గ్రహింప వీలుగాకున్నది ఇటువెను ధిరతాలూకా అన్నపరెడ్డి పల్లివాసిగాను కాస్తూరి సీతారామరావుగారు పంస్కృతాంధ్ర పండితులు భారతమును ద్విపదచేయ నారంభించిరి చాలవరకు ముగించిరి శ్రీకృష్ణశతకం వ్రాయను పర్యకావ్యము రచించిరి ఈరెండుగ్రంథముల తోడను ఈకవితోడను మాకుపరిచయము కలదు. ముద్రణము నకుకోయిన పారతత్వ్యపద గోచరించుటలేదు. శ్రీకృష్ణశతానందేమ మే మైనరో! కవిగారు గతించుటచే గ్రంథములభోగతి కొండనవి. ఇటులే పేరొందినకవుల గ్రంథములు మాత్రమాత్రము నశించుటయు దటస్థించుచున్నది. మేమొక కవిపక్ష తెలుగులును గోలకొండపత్రికా ఉభయభాషలలో విరచితములను పాండిత్యములు ప్రౌఢకవి. ఇవాళ్ల గంధక మనుచరిత్రము మేయును యసామూలులో కొరకదు మొక్కపరిరుచున్నాను ఇటులే ప్రాచీనపద్ధతి ననుసరించిన కవులీ వదయుగమున మంచుపడుపున్నటలేము. నవయుగమార్గదర్శులగు పలువుకవియుగకాల వాఙ్మయము తత్తమును వివిధిగ గోచరించుటలేదు ఇటువంటిప్రస్తుత కాలమునున్న కవులసంఖ్య వారియుక్కవృత్తి గ్రంథరచనముగ గ్రహించుచునుగల యాటంకములు గోలకొండపత్రికపవం పించి దృగలుగుట సంతోషకరమగ వంగము.

గోలకొండ పత్రికవారు కవులపట్టిక సిద్ధముచేసి యీ కరపత్రము పంపిన దానిలోని భాగములు పూర్తిచేయు కోరుచున్నారు. అదియుగాక ౫ పద్యము ఎ మాత్రికి బంపుకోరుచున్నారు ఎందరో శాఖల పుంటలేరు ఎందతో వ్యాసములలో పరిగ్రహణముకు తెలియున్నది అంటువంటి కవి ఏ స్వరూప మకు యముతోను కవుల చరిత్రము ముదుప్రకటించి పూర్తిచేయు సంకల్పము ఎంతవరకు బూర్తిగా ఏ కాలో తొలి లోపాలు కొంతమంది కవుల పద్యములు బొప్పట కష్టపడుదు. కారణము తెప్పు కొంతయినట్ల కవి నాయకులు ప్రార్థనముతో చెపికొక్కప్రు కొన కవులపట్టిక యీ కవుల పద్యములు సమకూర్చుటకు పరియగు విధాన మొకటి స్ఫురించుచున్నది. నంతపములలోని అన్ని తాలూకాలలోను గోలకొండ పత్రికతో సెడకెను సంబం ధముగల వారకులు తేదేవీవలయు. ఆయా పాంతముల కవులచరిత్రము వందయం గలవారలై సమయపు కార్యసాధకులు నాపుమున్నచో పిప్పిపి జటుప్రదము కొరకులు లేదా కొంతసనము సమకూర్చి యొక సంపాదకున్న వేదనముతో గొంతకాలము భరించినచో నా దీము రాష్ట్రమునకు ఉటయుటకుగల పాపిల నవకాశముతో సమూరసులయొక్కయు మృతకవులయొక్కయు వృత్తాంతము గ్రహించి కావ్యస్థానమునకు తేవుగలరు. ఇది అత్యుత్తమపద్ధతి. పలువురు ఆయావిషయమునకు కృషిచేయు నెడ్సోగు కారణసకరమను తెలంగాణ జిల్లా తాలూకాలలో యు యువదటకవి శోధన భాషాభిమానులకు స్థానికులను గల సిహాన్నోక నవితము తెలిసికొను నాటకములు సమగ్రముగా లభించిన ఈపని తెలుగుల యోగ్యమున నెన్నితెలుగాను, వనమ సమగ్రముగా నుండెను. ఇంతలో సంపాదకకార్యదర్శియు ఈకార్యము మగినుటకుక గొంత సహకర్తలు వద్దతో ని మహాకార్యము నిర్వహించుటకు బలము ఒరులకును లభించినచో గోలకొండ సంచికవలన నిజామురాష్ట్రమంతా ఆంధ్ర వాఙ్మయమునకు నూతన వికాసము సమకూడగలదు. వివరము స్వయంకృషిచే బొటురనమ రాష్ట్రమునకు పద్బోధికులకు బాటవేసెద్ము నంపాదకుకు ఇంతవరకు కరకం మంది కవుల నామములు దాదాపు ౨౦౧ మంది కవుల వృత్తాంతములు గడించువలన వారు సంకల్పించినట్లు కాగలరనియే మేము విశ్వసించుచున్నారము. ఒక కవి అపరిచితమైన పరిసరకవుల వృత్తాంతము ధారాళముగా చెప్పగలదు. ప్రాదేశిక దవ కులజాలకు కవుల వృత్తాంతము సమగ్రముగా తెప్పుగలుగును గాన విట్టిలోపమును కొరకు కార్యములను కొన్నకళగల పరచార కార్యదర్శి యవసరము. గోలకొండ కవులసంచిక వ్యక్తికేళ కారణమును బాదము గలదు. ప్రలిపిషయముగనయను గుణదోషము అంట సహజము. ఈ విమిటు సమకాలిక చరిత్ర లాభము దోషము సాధము పాటించ దగినదికాదు.

కవుల పట్టికతో బాటు ఆ కాకవుల వంశజాలలో గల పూర్వకవి వృత్తాంతములు ప్రకటింపబడుట సంతోషకరము గు వంగము. ఏలయన ఎందరు మహాకవుల నామములలో వంశజాలుమాత్ర మెత్తింగినదిలప్ప ఎంతయునుకవిపురాణం యీవాని కముపారని గుర్తింప వీలుగాకున్నది. కొన్ని వివరణమువలన నిష్పటసందియములు విడిపోవుచేగాక భవిష్యల్లాభములును

...విశేషించి కలవు. ప్రాచీనకవుల పత్రికయు నీకవుల సంచిక లోఁ జేర్పఁబడుట యొకవిశేషము ఇందలిగ్రంథములు గ్రహించుటకు అనాచారహీనము రసజ్ఞత యవసరము. సాధారణముగఁ గవుల నివాసాదికములఁ గుర్తించుటకుఁ దగినట్టియవకాశములులేవు. అందుకై నాశుద్ధబుద్ధిచేఁ గొంత శోధనముచేసి వాఙ్మయరంగమున నక్కవిజీవితమునను ఏకేళ భాగమునకు సంబంధముగలదో తెలిసికొని యుక్కవి వచటివానిగ గ్రహింపబడుచున్నాడు. ఈవిషయము పాటంపక జననమరణముల రిజిష్టరుకొవలయునని యనూయతోఁ గోరుట పరిశోధకుల నియత్నాన్ని జూపలచుట ఆవిధారా ప్రేమను సకార్యమునకు గోలకొండ పత్రికా నిర్వాహకులు పూనుకొనుట సంతోషకరము.

ఇంక నొక్కపంక్తి మాత్రము చెప్పి వ్యాసమును ముగించెదము, ఆంధ్రులసభ కంఠము మెట్టులో జరుగనున్నది. కార్య విధానము మహోత్సాహముతో నిర్వహింపఁ బడుచున్నది. ఆంధ్రసభ చాటున పరిసభలేని యనుబంధముగా జరుగకపోవు దానితోఁ బాటుగ సర్వవిధముల నిర్వాహ్యమునకుఁ దగుశక్తి సామర్థ్యములుగల శ్రీ ప్రతాపరెడ్డిగారి నధ్యక్షులుగనుండి గోలకొండరాష్ట్ర సభమునకవి సమావేశము నొకదినమున జరిపినచో సంచికకుఁ గావలసిన చరిత్రాంశము లెన్నియో లభించును. కాలమునకు గోలకొండ కవులనుచికవలఁ గలుగు మెపెయాగమెంత యమూల్యమైనదో కవులకును బరస్పర సమావేశావసరమట్టిది అపఁగల్గినచో కవులసంచిక యంతవఱకు వ్రాసిన సెంతయో లాభముకలుగును చిత్రపటములు అధునికకవుల గ్రంథములు ప్రదర్శనమువం దుపయోగింపవచ్చును. విద్యావిషయిక గోష్ఠితో వాటి రాయల విన్యాసభవనోత్సవము వాటి యాంధ్రకవితాగోష్ఠితో జ్ఞాపకమునకుఁ దెచ్చుకొనుటకీయవకాశము సర్వవిధముల ననుకూలమైనది. ప్రతినిధులకు భోజనసౌకర్యములు ఉచితముగనో స్వల్పమూల్యమునకో ఆహ్వానసంఘమువారే చేయుదురు. విశాలమగు సభామండపమాకవితాగోష్ఠి కుపయోగపడును. సభాగతులగు వాంధ్రమహాశయులందఱు ప్రేక్షకులై కవిజనసభకు నూతనశోభ దేగల

కిర్లోస్కర్ పంపులు

ఇవి చిన్నవియు పెద్దవియు పలురకములు పలువురికోరికలకు తగినట్లు అనేకములు చేయబడియున్నవి. మీకు ఇంటిలో ఉపయోగించుకొనుటకైనను, పొలములకు నీరుతోడుటకైనను, యంత్రాలయములలో ఉపయోగించుటకైనను పంపు కావలసినయెడల మావద్దనుండు వాటిలో సరిగా సరిపోవునదొకటి దొరకగలదు.

ఇండియాఅంతటను వేలకొలది

ఉపయోగింపబడుచున్నవి

బొమ్మల క్యేటలాగు వడుగుడు.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

కిర్లోస్కర్వాడి, (జిల్లా) సతారా

గాన ఆధునికవిపథ ఆంధ్రమహాసభలో పుట చాల యవసరమని మాకు గార్యనిర్వాహముతోఁ గలిసినచోఁ జాలసులభమని మాత సమావేశము వాటికి సంచికను వెలువరింపఁ యు నొకవిధముగ సూచింపనియే!

ఈసంవత్సరపు ఆ ధ్రసభలు మహోత్సాహముతో నూతనపద్ధతులతో జరుపుటకు రాష్ట్ర ప్రముఖులగు డా. హనుమంతరావు పంతులువారు యత్నించు. కంఠము మెట్టు తొలుతనుండి యాంధ్రకవితా విలాసెలవ్వగాయున్న తావు చేటికి వారి స్వతోసాహసులు యువక శ్రీగామమూనఁ బలువురుగలరు. కొరినచె నాహ్వానసంఘము నెలకొల్పఁబడఁగలదు

సంఘము.

ఉస్మానియా పట్టభద్ర

(పురపాలక శాఖవారి


ప్రకటన.

౧౬ వ ఆజూర్ ౧౩౪౪ ఫ. మన పురపాలకసంఘము (నఫాయి) యొక్క ఎన్నికల దినముగా ఏర్పాటైనవిషయము ప్రజలందరును యెరింగినదే. హాల్కే (బె) వకమున శ్రీరామచంద్ర నాయకు ఎం. ఏ. బారిస్టరుగారు కమీషనరుపదవికి ఉమీదువార (అభ్యర్థి) గా నున్నారనికూడ విశదమే. ఈ పట్టణమునందును, ఈరాష్ట్రమునందును మాత్రమే గాక ఇతర ప్రాంతములందునుకూడ శ్రీనాయకుగారు తమసర్వశక్తులను ప్రజాసామాన్యపు సాంఘిక, విద్యావిషయక, నాగరికాభివృద్ధికై వినియోగించు ప్రజాసేవకుడుగ ప్రఖ్యాతివినడసినారు. మన పురపాలకసంఘమునందును గూడ వీరొనర్చిన సేవ అమితము. వీరి ఉపయోగమునుగ్రహించి గత పండ్రెండు సంవత్సరముల నుండి ప్రభుత్వమువారు వీరిని సభ్యునిగా నెన్నుకొనుచున్నారు. యూరపు అమెరికా మొదలగు దేశములయందు వీరు సంపాదించిన అనుభవమువలన మన పురపాలక సంఘమునకెంతయో లాభము కలిగినది. ఈ పైకారణములేగాక ఇంకను అనేక కారణములచేత శ్రీనాయకుగారికన్న శ్రేష్ఠులైనవారు ఈహాల్కాలో లేరనుట స్పష్టము. ఉస్మానియా పట్టభద్రులహాల్కే (బె) పురపాలక శాఖవారుగూడ తక్కినవారందరికన్న వీరినే యీహాల్కాకు కమీషనరుగా బలపరుచుటకు తీర్మానించియున్నారు.

కావున హాల్కే (బె) యొక్కవోటర్లు (రామకోటహిందగల్లు) అందరును తమ వోటును శ్రీనాయకుగారికేయిచ్చి వోటును సదుపయోగపరతురని నమ్ముచున్నాము. ముఖ్యముగా ఉస్మానియా పట్టభద్రులు, ఈసంఘసభ్యులు, తక్కిన విద్యావంతులందరునుకూడ ఈయెన్నికల విషయమున తక్కినవోటరలకు సలహానొసంగి వారిచే వారివోట్లను సదుపయోగమొనరింపజేసి పురపాలక సంఘపు ఉత్తమకార్యనిర్వాహమునందు సహాయపడవలయునని వేరుగాచెప్పుట అనవసరము.

సాహెబుజాదా
అబ్దుల్‌సత్తార్ బేగు తైమూరి
అధ్యక్షుడు

నందగిరి
వెంకటరావు,
కార్యదర్శి.



స్వాతంత్ర్య సమితి ఆంధ్ర గ్రంథాలయ వార్షికోత్సవము

తల్లాడ. శ్రీ భావసం॥ భాద్రపద శు॥ బుధవారం: మధిర తాలూకాలో చేరిన తల్లాడలో ఈ తేది సాయంకాలము వి. అనంతరాయ గుప్తగారి గృహమున కెళ్ల వేళకు గ్రంథాలయ వార్షికోత్సవమున్ను రైతు సంఘ సమావేశమున్ను జరుపబడెను. అందు రాజభక్తియు రాజనీతియు గ్రంథాలయ నిర్వహణము మున్నగు విషయములగురించి చక్కగా వివరింపబడెను. గ్రంథాలయాధ్యక్షుడు, వి. అనంతరాయ గుప్తగారు. ఇప్పటికి సంవత్సరమునుండి గ్రంథాలయ విషయమై ఎన్ని అటంకములు వచ్చినను వాటిని సమర్థించుకొనుచు, వచ్చినవారికెల్ల తగుసహాయమును నొసంగుచు, గ్రంథాలయము అప్పటిస్థితికంటె ఇప్పటికి చాలా ఔన్నత్యమునకు తేగలిగినారు. ఇప్పుడు ప్రస్తుతము వారికిగల కొన్ని గృహకృత్యావశ్యకములనుబట్టి యీసంవత్సరము కేమిశెట్టి సూర్యనారాయణగుప్తగారిని అధ్యక్షునిగా ఎన్నుకొనైనది. వీరు ప్రథమాధ్యక్షునికన్న ఎక్కువకృషిసలిపి, ఇట్టిగ్రంథాలయమును ఎక్కువ ఔన్నత్యదశకు తేగలరని మానమ్మిక. వీరికి భగవంతుడు ఆదేవిధముగా బుద్ధికుశలతయును ద్రవ్యసంపత్తును ప్రసాదించినాడు. ఇటువంటివారల ఆధిపత్యమున మాగ్రంథాలయమునకు ఏవిధమయిన కొరతలు కలుగ నేరవు.

మరియు పుస్తకాధ్యక్షుడు ప్రథమము రంగు వెంకటనారాయణ నియమింపబడెను. ఆయన దేశాంతరగమనమువలన, యీసందర్భమున వి. వీరనాగభూషణగుప్త గారిని పుస్తకాధ్యక్షునిగా ఎన్నుకొనయినది. మరియు, కొండుభట్ల క్రిష్ణయ్య గారిని సహాకార్యదర్శి పదవినుండి తొలగించనైనది.

వార్షికోత్సవసమయమున బ్ర॥శ్రీ॥ కోటమర్తి వెంకటావధానులుగారు గ్రంథాలయమునుగురించి కలుగబోవు లాభమును చక్కగా ఉపన్యసించిరి. ఉపన్యాసానంతరము బ్ర॥శ్రీ॥ కలకొండి రామబ్రహ్మయ్యశర్మగారు గ్రంథాలయమునకు త్రిలింగ పత్రికను తెప్పించి ఇచ్చెదనని వాగ్దత్తము చేసెను. ఆదేసందర్భమున, ఖారల సచిత్రమాసపత్రికను కొంత చందా కూడ యేర్పాటయినది. ఈవిధముగా సభ జయప్రదముగా ముగిసెను.

సభకువచ్చిన ప్రముఖులు:—

శ్రీయుత కోటమర్తి వెంకటావధానులుగారు, ముదుంబుటయ వెంగళాచార్యులగారు ముల్కి హాకిం, యాచవరపు వెంకటప్పయ్యగారు గు॥ మెమ్బర్॥ కలకొండి రామబ్రహ్మయ్యశర్మగారు, అమ్మపెద్ది పుల్లయ్యశర్మగారు, గురిజాల కోగయ్యనాయుడుగారు, వి. సూర్యనారాయణ గుప్తగారు (మాతనాధ్యక్షులు), మాదిరాజు వెంకటప్పారావు మునసూబు. వి. లక్ష్మీనరసింహం గుప్తగారు, గుంటుపల్లి రామచంద్రయ్యచౌదరిగారు, వి. సీతారామయ్య గుప్తగారు (రైతు సంఘాధ్యక్షులుగారు), అమ్మపెద్ది వెంకటరామయ్య శ్రేష్ఠులుగారు ఇంకా యీప్రముఖులుగాక అందాజా ౧౨౦మందివచ్చేసి సభ నలంకరింపజేసిరి

ఇట్లువిధేయుడు,
కొండుభట్ల రామశాస్త్రి
అగ్రహారి
ఉపాధ్యాయుడు.

చూచుచుండగానే రూపాయలు మాయము

భువనగిరిలో పెండారీల గడబడ

(స్వకీయ విలేఖరి)

ఈ వారమురోజులనుండి పెండారీలనియు మైనువాండ్లనియు పిలువబడు ఊరాసివాండ్లు గ్రామంలోమగంజులో మనకళ్లకెదుటనే తిరుగుచున్నారు, పొంత్తమునుండి వందకుపైగాను ద్రాసుకొని గల్లంగతనమునందు మిక్కిలినిపుణులు. మంచి తెలివిగల బుద్ధి కెళ్లలనుండికూడ రూపాయల మాయముచేయగల్గిరి. మనమున్నాబ్దద్దిక చిల్లరనిమ్మనుసెపమునవత్తురు. వారుపైకము, పెదిమల్లరచ్రించెచాలు. తేయుకన్నులుపెట్టుకొని చూచుచున్నప్పటికి పరస్తరువములు మాయమగుచునే యున్నవి. వీరివిషయమై, ఇతర్లఖావిషయములనువారు శ్రద్ధ గైకొనకున్నచో మిక్కిలి ప్రజల నొక్కించగునని ప్రజలు భయపడుచున్నారు.

సంబంధించినవర్త.

జనాం తాలూకాలో అంటువ్యాధులు

(విలేఖరి)

శీడికల్లు: ౧౦ అక్టో ౧౯౩౩.—

ఇంతవరకు మహామారియను మశూచి (కత్తెర) కొంతవరకు శీడికల్లుపై తన తీవ్రతను కనబరచి, ఆరోగ్యమని కొందరు, కొదవ కొందరుకూడా విన్నవేళ నిగ్రామపమీపమునగల మునపల్లి కొండపల్లిలో పదియిర్వదిమంది వ్యాధిగ్రస్తులైనారు. పశ్చిమంగా గంటలపల్లివద్ద గంతుగొట్టినారు. భవిష్యత్తు తెలియదు ఈరోగము మల్లాపల్లెఅన్ని యూళ్ళు జొట్టుకొన్నది. లీదలప్పమటికి తెలిసినయము నావకొలము కట్టుబట్టులేవు. హాటుబడిక పండేసమయము గాదు.

పశురోగములు

ఈ తాలూకాలో ఇంక పెద్దరోగము పశులను విడువలేదు. ఒకయూరిలో గ్రామంలే పశురోగప్రబలము ఒకమంద సువిడిచిన ఇంకొకదొడ్డిలోను ఇక్కడినుండి యీ వ్యాధిబోయిన తెల్లవారి మరునాడు ఇంకొకచోట నిచ్చేపువ్వుల బుట్ట తంగపెట్టినట్లే మాయమగుచు, మరొకచోట ప్రత్యక్షమగుచున్నది వ్యవసాయదుడా! నినహాయకుడై ఏవు పసూచిపచ్చాడి బాధలు నిపశువులకూడా ఆదేవ్యాధి పాలయ్యెను. పైరులు ఫలించియుండును. వాటికేమిటి రక్షణలేదు?

వర్తకము

వడ్లు, జొన్నలు అనుదాలు కొంచెము ఇంచుమించు అన్నిటికి ఒక్కటేధర దానులేరిగినదని తెప్పుదురు. కాని వ్యవసాయకుని ఇంటిలో గంటెడు గింజలులేవు. ఉన్నపల్లెల గాకపూకర్ణని కొనకుపచ్చుట కష్టము. బాటలు సాంతముబురద. అంటువ్యాధులు.

క్రొత్త శాసనములు

ఈగ్రామములో కొన్ని ౧౨౦—౦ శిలాశాసన స్తంభములు వున్నవి అందులో ఒకటి పాతదేవాలయమునందు వున్నది. పైకి గజంపొడవు వున్నది దేవాలయం నామావశేషము ఇంక ఒకటి గ్రామాంతములోనే వరిపొలములో పూడి, సుమారు అరగజం పైకి అగుపడుచున్నది వీటిపై నుండులిపి కన్నడాక్షరములవలె వున్నవి

కందాడై శ్రీనివాసాచార్య
మిట్టకొడ్డి, సిద్ధిపేట తాలూకా.

శైవ మహాజనసభ

వరంగల్లు శైవసమాజ కార్యదర్శి, శివపురం మల్లయ్యగారిట్లు తెల్పుచున్నారు:—

శ్రీ భావ సం॥ భాద్రపదము ౯ ॥ సరియగు ౧౯-౯-౧౯౩౩ తేది కొజాప శ్రీవాసవ కన్యకా పరమేశ్వర సన్నిధానమునందు, శ్రీగురు మల్లికార్జున పండితారాధ్య పీఠసంభవులును శైవప్రచారిణీ పత్రికాధిపతియునైన శ్రీ కొడిమేల రాజలింగయ్యగారి అధ్యక్షతక్రింద ఒకసభ సమావేశమైనది. అందు శ్రీ గారిచే గాయత్రి మంత్రార్థమును గురించి వుపన్యసింపబడెను. తరువాత చాగంటి భాస్కర లింగశాస్త్రిగారిచే, శ్రీరంగమామిడి ఆదినారాయణ శాస్త్రిగారు. గాయత్రి ప్రచారకుడనని పేరుపెట్టుకొని ౧౯౩౩ సం॥ ౫వ అక్టోబరు తేదిరోజున వెలువడిన శ్రీభారత శైవశక్తి పత్రికలో „ఆర్యవైశ్యులకు సాధోకపండేశము” అను హెడ్డింగుతో వ్రాసిన కొన్ని సంగతులకు, సవిమర్శగా, ప్రత్యుత్తరమొసంగబడెను, తర్వాత సభవారందరును, సభకుపిలిచినమరొక సమాధానము చెప్పకుండుటచే, శాస్త్రిగారు భారతశైవపత్రికలో ప్రచురించినవి అసత్యములని, దస్కతులతో తీర్మానించడమైనది.

రేమిడిచర్ల

వినాయక చతుర్థి

శ్రీ సిద్ధిమల్లేశ్వరాంధ్ర భాషానిలయ వార్షికోత్సవము

మధిర తాలూకాలోనున్న రేమిడిచర్ల గ్రామ గ్రంథాలయము ౯-౯-౧౯౧౨వ సంవత్సరమున బ్రహ్మశ్రీ కీ. శే దేవంభట్ల సత్యనారాయణశాస్త్రి, కీ. శే. కుమ్మరకుంట వెంకటాచార్యులుగార్ల కృషివలనను బ్రహ్మశ్రీ దేవంభట్ల రాధాకృష్ణమూర్తిశాస్త్రి, అనంత పద్మనాభశాస్త్రిగార్లు, మరికొందరి ప్రముఖుల కృషివలనను స్థాపింపబడి నేటివరకు స్థిరముగానున్నయది. కాని కాలమానపరిస్థితుల ననుసరించి చందాదారులు చందాలివ్వలేని హేతువున క్షీణగానున్నది. గ్రంథాలయస్థాపనము వినాయకచతుర్థి దినమునందే యగుట నాదినమున నత్యమంతకమణి వృత్తాంతమును తెలిసికొనుటకు గ్రామములోని నాలుగు జాతులవారు ఒకచో గూడుట మొదటనుండియు నాచారమైయున్నది. ఆదేవిధమున ఈ వత్సరమును వినాయకచతుర్థి దినమున శ్యమంతకమణి కథావృత్తాంతమైనపిదప గ్రంథాలయ కార్యక్రమము ప్రారంభమాయెను. ఈ సమావేశము దేవాలయాంతర్భాగమున జరుగుటచే జాలమంది ప్రజలు రాకపోయిరి. కొందరలకో భీతిజెందిన సమావేశమున బొల్గొనవట్లు తోచుచున్నది ప్రార్థనముపంచియు విట్టిసమావేశమునందు రాజకీయ, దూషణాది విషయములను తావుండబడదు అట్టుల తావిచ్చుట ఈసమావేశోద్దేశము గాదు. ఇది అద్దిన సాచారము మొదట విఘ్నేశ్వర ప్రార్థన జరిగెను.

పిదప గ్రంథాలయ కార్యదర్శిచే శ్రీరామభద్ర వర్మగారు అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి కాని వర్మగారు తిద్దారమును మాగ్రామకాపరస్తులును, కీ॥ శే॥ లునగు శ్రీమాన్ వెంకటాచార్యులు గారి సుతులును భాషా విశారదులునైన శ్రీమాన్ నరసింహాచార్యులు గారిపై బెట్ట, శ్రీవారంగీకరించి, తమున్నన జిన్నవారమ్మను విద్యావంతులగుట భారమును వహించిరి. తరువాత మాగ్రామమందు పాఠశాలలో జదువుకొనుచున్న విద్యార్థులుకొందరు, గ్రంథాలయమును గూర్చియు, భాషావిషయమును గూర్చియు, స్వల్ప స్వల్పముగ నుపన్యసించిరి.

శ్రీ. వర్మగారు గ్రంథాలయపాలక వర్గమునందుగల లోపములవివరించి. వరిమండి కొన్నిటిని ఖండించుచు గొన్నిటిని నంగీకరించి శ్రీ రాధాకృష్ణమూర్తి శాస్త్రిగారు మాట్లాడిరి పిదప తర్వాత శ్రీ గ్రంథాలయాధ్యక్షుడుగారు, మూడువత్సరములవరకును గ్రంథాలయ సంయుక్త కార్యదర్శిగానున్న బ్రహ్మశ్రీ కీ॥ శే॥ వడిగం రాజేశ్వరరావుగారి అకాల మరణమును గూర్చి వివరించి, వారి యాత్మకు శాంతినొసంగుటకు పరమేశ్వరుని ప్రార్థించిరి. పిదప ౨౧-౯-౧౯౩౩ ఫసలీనాటి గోల్కొండపత్రికయందు ౫౫వ సంచికయందు ౫వ పేజీలో మూడవ కాలమునందున్న „నయము కాలను పొట్టుదీవి యమ్మవిధము” అనుశీర్షకతోనున్న ప్రకటనను రైతు సోదరులకు చదివి వినిపించి, ప్రజలందరకును తెలియజేయవలెనని గా ప్రభుత్వమువారినుంచి తమకు నోటీసు వచ్చినదనియు తెలియజెప్పిరి అటుపిమ్మట నాటి సమావేశ అధ్యక్షులందరుగల ప్రభుభక్తి జాలుటకుగాను,

ఎవ్వని రాజ్యమందు మన । పెల్లరముగా నివసించుచుంటిమో
ఎవ్వని సేమ జెప్పకొని । యాప్పితముల్ నెరవేర్చుకొందుమో
ఎవ్వనికీర్తి తేజమున । నెల్ల ప్రజల్ వెలుగొందుచుండిరో
అవ్వ సుధీమణిప్పుడు స । మంచితరీతుల వృద్ధిగాంచుత!

తండ్రివోలెను ప్రభువు । తలచిప్రజలు,
తనయులవలె ప్రజలను । దలచి ప్రభువు
క్షీరసరంబుల విధాని । తెన్నలయము
నందు, జీవంబుతోనుండు । యుండుగాత!

కష్టనివ్వగలేక ప్రస్తుల్ విడచి రైతు
భాగముల్ తగ్గించి వరలుజావి
„ముల్కి” కుద్యోగములనిచ్చి పొట్టకు
పట్టెడన్నము పెట్టి వరలుచుండు;
పల్లపు పేర్యముల్ కొల్లగా జేయింప
నీటి యాధారముల్ నిచ్చుచుండు;
విద్యాభివృద్ధికై విశ్వ విద్యాలయ
స్థాపనా కార్యముల్ సలుపుచుండు
నిఖిల సంపదలకు । నిలయమనంగను
దనరు శ్రీనిజాము । ధాత్రినెపుడు
ధీర బుద్ధిశాలి । విజ్ఞాన, ఉస్మానలీ
ఖాను ప్రభువు జయము । గాంచుగాత!

యని సభ్యులతోగూడ పద్యముల (తమచే రచియింపబడినవి) చదివి తమ విషయమును ముగించిరి—అటుపిమ్మట గ్రంథాలయ కార్యదర్శి తన నివేదికను చదువుటకుముందు స్వర్గీయులగు శ్రీ వడిగం రాజేశ్వరరావుగారు రచించిన విద్యాపిషయము రచనను చదివెను. చివరకు గ్రంథాలయ ఆదాయము రూ. ౧౫-౦-౦ అని తేల్చబడినది. తరువాత సభాధ్యక్షులుగారు వ్యవసాయమునుగూర్చి విపులముగా మాట్లాడించి, ముగించిరి. సభ్యులందరకును జైన ప్రసాదమును గైకొని సమావేశము నిర్విఘ్నముగా కొనసాగించినందులకు పరమేశ్వరునకు వందనము నిచ్చుటతో నాటి సమావేశము సమాప్తమాయెను.

ఇట్లు
పిరియాల చినరామయ్య గుప్త
గ్రంథాలయ కార్యదర్శి.

తృతీయ ఆంధ్ర మహాసభ

(విరాళ వాగ్దానములు)

పైరు ౫౩౫౧ లో చేరియుండి ఇంతకుముందు ప్రకటింపబడనివి
మందుకొండరు, (౧౦)

మ. రా. శ్రీ చవటవరపు కృష్ణమూర్తి గారు	[౧౦]
కొనుమూరు (రు. ౯)	
,, తోటకూర పట్టాభిరామరావుగారు	రు. ౫
,, వకిరకంటి నరసయ్య గుప్తగారు	రు. ౨
	రు. ౭.
ఇదివరకు ప్రకటింపబడినవి	రు. ౭౫౧
లెక్కకూడుటలో పొరపాటువలన తగ్గించినది	రు. ౧౦౦
సరియైన వాగ్దానముల మొత్తము రు.	౫౫౧
మ. రా. రాయపూడి నాగభూషణము గుప్త గారు	౧౨
,, మట్టా అనంత రామారెడ్డి గారు	౮
మొ. రు.	౫౭౧

బాలవితంతు వివాహ సమర్థనము

భజనలో చిన్న ప్రబోధము

(స్వ వి.)

యాచవరం, ౭-౧౨-౧౯౮౯. — ఈ రోజు యిచట శ్రీరామభజనమందిరమున బ్రహ్మశ్రీ గోశి కృష్ణశర్మ బ్రహ్మ పౌరోహితుల యాజమాన్యమున బ్రహ్మశ్రీ కటకం రాఘవాచార్యులు, సీనయాచారి, యోగేశ్వరం బ్రహ్మచారి, నిమ్మల రామకృష్ణరెడ్డి, దగ్గారెడ్డి మొదలగుపలువురుసమావేశమై రాత్రి ౯ గంటలవరకు భజనసల్పిరి. అంతట ౨౪ వ తేది గురువారమునాటి గోలకొండపత్రిక వలన వరంగల్లు జిల్లా రంగరాయిపేట వితంతువివాహమునుగూర్చి యిక్కడి విశ్వబ్రాహ్మణుల అభిప్రాయము విదితముకాగా బాల్యవివాహఖండనమును బాలవితంతు వివాహసమర్థనము నగు నొకచిన్న ఉపన్యాసము సలుపబడెను. అందలి వాదసారమిట్లుగలదు.

"అవశ్యంభవితుదాచారమునను, న్యాయాన్యాయ విచక్షణలేక పనులజేయుటవలననే నేడుమనజాతము హీనస్థితికి వచ్చియున్నది. పూర్వకాలమున ప్రేమించినవారిని వివాహమాడుచుండిరి. నేడు అద్విపర్యాసముగ వివాహమాడినవారిన్ప్రేమింపుట ఆచారముచేయబడినది. ఇది ప్రకృతి విరుద్ధము. బాలరకుపాలు పొందికపనిరాదని అనుభవసిద్ధము. భారతసంతతి అంతకంతకు అనారోగ్యవంతమునఅల్పాయుష్కమును నగుటకుకారణము బాల్యవివాహములే. బాలవితంతువివాహముల నిషేధమునకు ఫలితములే నేడు జరుగు భ్రూణహత్య, స్త్రీలు సెత్తుకొనిపోవుట మొదలగునవాటిలో వచ్చేకములు. ధనవంతులు అల్లుగ్రముకొనటెనను తలంపుతో వయసుమీరినవారికి కూతుండ్రనిచ్చివేయుదురు. తమకోడుకులకు ముసలి స్త్రీలను వివాహము జేసుకొనుటకు సమ్మతింతురా??? కుడకు బాల్యవివాహము-, బాలవితంతువివాహముల విరసనము జరుగకుండ సభలుజేసి ప్రబోధము చేయుటకు పథవాసులరబడినతర్వాత కర్పూరహారతి, ప్రసాద స్వీకరణములతో సభముగిసెను.

గ్రంథాలయ నిర్మాణమునకు ప్రభుత్వానుమతి నిరాకరణ

శ్రీవిజ్ఞానప్రకాశినీ గ్రంథనిలయము [కలకోట] మొటి

ఈ గ్రంథనిలయమునందు నేటి వినాయకచతుర్థి పండుగపర్వమున పగలు గం॥ ౪ లకు సభగావింపబడి కార్యనిర్వాహకులకును మా యాజమాన్యమున గ్రామవాస్తవ్యులు, బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు దాదాపు ౩౦ మందిజనులు సభనలంకరించిరి.

నేడు వినాయకచతుర్థి గావున శ్రీసిద్ధివినాయకుని మాహాత్మ్యమును జాటుచున్నదియును, శ్రీభాగవతమందు వర్ణింపబడినదియును, శ్యమంతకమణిప్రభావమును, తెలియజేయునదియునగు సత్యభామా కాలక్షేపము పాదకాళముగా జరుపబడి, సాయంత్రము గం॥ ౬ లకు తత్కాలాంకము పరిసమాప్తియయ్యెను. సభ్యులయాదరణమునకు తదనంతరము రాత్రి గం॥ ౮ లకు ప్రారంభింపబడి, గం॥ ౧౧ ల వరకు శ్రీజానకీపరిణయమునుగూర్చి హరికథ యుయు జరిగి యున్నదని ప్రాయుటకు సంతసము గలుగుచున్నది. ఈ గ్రంథనిలయము ౧౯౦౫ వ సంవత్సరమున స్థాపింపబడి యుప్రారంభదశనుండి స్వల్పసంఖ్యగల పుస్తకములతోనుండెను, స్వగ్రామ, పరిసర గ్రామనివాసులచే కొంత సహాయము పొందుచుంపహా, దినదినప్రవర్ధమానంబగుచు క్రమక్రమంబుగా భాగవతభారతాది మహాపురాణములను, ప్రబంధములను అంధ్రప్రచారిణీ గ్రంథమాల నవలలను ఉన్నగ్రంథములను రెండువందలు సమకూర్చినది. మనము భారత, సత్సంగ, ప్రబుద్ధాంధ్ర మున్నగు మాసపత్రికలను, ఆంధ్ర, కృష్ణ, నీలగిరి, తెలుగు వారపత్రికలను తెప్పించుకొనుచుంటిమి. కాని ఎతన్మధ్యకాలమునందు ఆటస్థించిన ఆర్థిక విషయమును ముఖ్యస్థలమగలిగిన కాలపరిణామమువలనను జగత్ప్రసిద్ధముగావున ప్రస్తుతమేమాత్రము ప్రదర్శనమున కనువుకాక గ్రంథములసంఖ్య, వృద్ధిపరచుటకు గాని పత్రికాపోషకుల తెప్పించుటకు గాని శక్తిలేని వారమైతిమి. ప్రాయుటకు చింతిల్లుచున్నారము.

ఈ గ్రంథనిలయమునందు ప్రతిశనివారము, ఆదివారము రాత్రికాలమున గం॥ ౭ లు మొదలు గం॥ ౧౦ ల వరకు శ్రీరామభజనము మనోహరముగా భక్తసమాజముచేత జరుగుచున్నదని మనవిచేయుగలిగినందులకు ధన్యులము.

ఈ లైబ్రరీకి ప్రత్యేకగృహములేక కొంతకాలము అద్దెయింటిలో కాలముగడిపి తుదకు అద్దెకుదొరికించలేకపోవుటకు దమారము ౫ సంవత్సరములనుంచి మ. రా. శ్రీ పలివేల వేంకటరామారావుగారి స్వకీయమందిరమున ఉచితముగా యుండనిచ్చుచున్నారు కొన్ని దినములు వెళ్ళుచున్నవి. గ్రామాంతర్భాగమున నొక ప్రదేశమును స్వల్పగృహనిర్మాణమునకై యేర్పరచి ప్రభుత్వమునుండి యాజ్ఞాపత్రమును బడయగోరి ఖమ్మంతాలూకా ఆఫీసులో పత్రముదరఖాస్తు జరిపినారము. దానిని ప్రకటనపత్రికలు మొదలగునవి రావడి తదనుకూల వ్యవహారవిషయములన్నియు పరిపూర్తిగా జరిగియుండుటయేగాక, తహశీల్‌దారు సాహెబుగారును వచ్చి ప్రదేశమును విలోకించియుండిరి. అంతేకాక నిరయాజదారకునకు ఈ ఉత్సాహముతో నుండునంతట యిప్పటికే రహదారి క్రిందట లైబ్రరీ గృహనిర్మాణము చేయుట కంగీకరింపబడదను మహావాక్యములతో జిల్లానుండి నోటీసువచ్చినది. అంతనిరుత్సాహులమై చేయునదిలేక ఉపేక్షయే కర్తవ్యముగ భావించితిమి. కాని ఘటనాఘటనసమర్థుడగు సర్వేశ్వరుని ప్రేరేపణవలన శోకతలంపు మాహ్నదయములందు స్ఫురించి, సన్నగిలిపోయిన ధైర్యము మరల నుత్తేజమును పొందగలిగినది. ఎచున నిజాంరాష్ట్రాంధ్రమహాజన సంఘకార్యనిర్వాహకమహాశయులు మా దీనాలాపములను, విజ్ఞానప్రకాశిని గ్రంథనిలయముయొక్క పరిస్థితిని ఆలోచించి మా మనోరథము ఈడేరుటకును ఫలవంతములే యగురని నమ్ముచున్నారము. మరియు దయాసముద్రుడగు పరమేశ్వరుడు సర్వకాలముల గాపాడుచున్నారము.

చ. అనుదినలాలనము తరి మహోత్తర వస్తువులందు నొక్క తీరున వసియించు దైవము యథార్థముగా వినుతించుచుండు మేటవిక మాంధ్రవాఙ్మయుల యాత్మలయందు వసించి వేగ నీపవిత్ర లక్ష్యము యుటకు భావములన్ బురికొల్పి ప్రోత్సహింపుమా.

ఇట్లు
గ్రంథనిలయ, కార్యనిర్వాహకులు
పయిడిపల్లి నారాయణ
పయిడిపల్లి రాజయ్య

స్థానిక వార్తలు

ప్రభుజన్మోత్సవ బిరుదములు

ప్రభువుగారి జన్మోత్సవసందర్భమున అనుగ్రహింపబడిన బిరుదులు ఈక్రిందిరీతిగనున్నవి —

	బిరుదుపొందినవారి పేరు	బిరుదు.
౧.	కల్నలుఅమీనుసుల్తాను సా॥	నవాబ్‌సుల్తాన్ యార్జంగ్
౨.	నవాబ్ మొయినుద్దీనులా బెడేఖా సా॥	సాజిద్‌యార్జంగ్.
౩. ,,	మిర్జాఅబ్దుల్‌లతీఫ్ సా॥	లతీఫ్‌నవాజ్‌జంగ్
౪. ,,	బహదర్‌అలీఖాన్ సా॥	బహదర్‌నవాజ్‌జంగ్

మ. ఘ. వ. ప్రభువుగారివలన యీ క్రిందివారికి రాజాబహదరు బిరుదముల అనుగ్రహింపబడినవి.

౧. ప్రధానమంత్రిగారిసలహాదారు ఖాజాప్రసాదు గారు
౨. రాజా శొండేరాజా గారు } వీరిద్దరు రాజారాయరాయుడుగారి కుమారులు
౩. రాజా త్రియంబకరాజు గారు }
౪. డాక్టరు మేజరు బి. రాన్. రాజా గారు.

యీమహాశయులకు లభించిన గౌరవములకుగాను వీరు అభినందనార్హులు.

పురపాలకసంఘము

౨౦ అబాన్ నాడు ఉదయము ౮ గంటలకు సభజరుగును. కార్యక్రమములో బేగంబజారు సుల్తానుబజారుల లోని శిశురక్షణ కేంద్రములు, ౧౩౪౨ ఫ పురపాలకసంఘ నివేదిక, మొదలగునవి కలవు.

మురుగు నీటికాలువల విచారణ శాఖ

ఈశాఖయొక్క నివేదిక ౧౩౪౨ ఫసలీది వెలువడినది ప్రభుత్వప్రచురణశాఖ (మాలుహూ తె అన్మారు) వారు విరికార్యనిర్వహణమును ప్రశంసించినారు

అదాలతుల ఇన్స్పెక్టరు జనరలు

వీరు ముందుగా తెలియజేయకయే ౧౪ అబాన్ నాడు నగరములోని దారుల్ ఖజా అదాలతును, ౧౫ అబాన్ నాడు మతాలబా తెఖఫీ (కొద్దిదినాలు) అదాలతును పరిశీలించిరి

క్రికెటుఖేలనము-ద్బుట

ఉస్మానియా కాలేజి విద్యార్థులకు క్రికెటునట నేర్పుటకై నియోగింపబడిన అధికారి గత ఆదివారమునుండి తనపని ఆరంభించాడు.

మున్సిఫుల బదిలీ

ఈ క్రిందిరి బదాలీ అయినది. —
౧ మౌ. లియాఖతలీఖాన్ — గంగావతినుండి మంథనికి.
౨ పం. శ్రీనివాసరావు గారు — మంథనినుండి మంజలేగాంకు
౩ మౌ. ముజఫరుద్దీను — మంజలేగాంనుండి పరేంద్దాకు
౪. మౌ. జమాలుఅహమదు - పరేందానుండి గంగావతికి.

ఖానూనులు కూర్పుఅమ్లా

ఈవిషయమున నియోగింపబడియున్న ఉద్యోగస్థుల ఉద్యోగకాలము ఇంకొకవత్సరమువరకు పొడిగింపవలసినదని మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానాయియినది

భోగాతు బకాయాపై కము

దీనిని వసూలుచేయుటకై ఏర్పడియున్న ఉద్యోగుల ఉద్యోగకాలము మరియొక సంవత్సరమును పొడిగింపబడునని మ. ఘ. వ. ప్రభువుగారి ఆజ్ఞ అయినది

మిస్టర్ కాక్ గారి కుమార్తెలు

వీరి యిద్దరు కుమార్తెలకు వివాహ పూర్తియగువరకు అనగా ౨౧ సంవత్సరము, వంశము ౧౦౦ పౌండ్లచొప్పున సహాయద్రవ్యమిచ్చుటకు ప్రభువుగారి ఫర్మానుజారీ అయినది.

(౧౨ వ పేజీ చూడుము)

నిజాము ప్రభుత్వ రాష్ట్రముపైకి ఆర్యసమాజికుల దాడి

౧౯-౧౨-౪౩ రహబరెదక్కను నుండి

ఆర్యసార్వ దేశిక సభయొక్క సమరసంఘమువారు తమసభలో నీక్రిందివిధముగా తీర్మానించిరి. నిజాము ప్రభుత్వమువారు పంపిన జవాబు చాల అసంతృప్తిగా నున్నది. కనుక రాబోవు ౨౪ అక్టోబరునాడు సార్వదేశిక సభకు అధ్యక్షుడగు నారాయణస్వామిగారి నాయకత్వమున స్వామీ నుతంత్రానందు, స్వామీ బ్రహ్మానందు, మహాశయ రామదేవుజి (పూర్వము కాంగ్డే గురుకులము ప్రధానాధ్యాపకులు) హైదరాబాదువైపు వెళ్లిదరు. స్థితిగతులను దృష్టి యందుంచి తగినవిధమున నడకసాగించెదరు.

షాదీక్షలు

వికేశవర్తి హైదరాబాదునందు ౧౭ అక్టోబరునుండి ౭ దినముల వరకు సారిత్రక ప్రస్తావము జరుగును.

ప్లేగుకేసులడొల్లు

ఈక్రింది ప్రదేశములను ప్రభుత్వపు ఆరోగ్యశాఖవారు ప్లేగుకలవని ప్రకటించినారు.—

౧ చటాల పల్లి, తా॥ షాహపురము, జిల్లాగుల్బర్గా.
౨, హులిగిమరి తా॥ యాదగిరి ,,
౩. ఫైదఅర్కూరా తా॥ ,, ,,
౪, బోరిపల్లి తా॥ మహబూబునగరము
౫. మక్తేల తా॥ మక్తలజిల్లా ,,
౬. హడ్గాల్ తా॥ మోమిరాబాదు, జిల్లాబీడ్
౭. కాటీ తా॥ తుల్జాపురము ; ఉస్మానాబాద్
౮, ముదుహోలు తా॥ ముదుహోలుజిల్లా నాందేడు

ఇంటర్ నేషనల్ [అంతర్జాతీయ] విశ్వవిద్యాలయసభ

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతినిధి

లండనునగరమున జరిగిన ఈసభలో బేగం హైదర్ యార్ జంగులను విమలమతి ఉస్మానియా విశ్వవిద్యాలయము పక్షమున ప్రతినిధిగా పనిచేసినందున ఆమెకు ౯ పౌండ్లు ౫ షిల్లింగులు ప్రయాణవ్యయములక్రింద మన ప్రభుత్వము వారిచ్చిరి.

భండార్కరు రీసర్చిసంఘము (పూనా)కు ప్రభువుగారి సహాయము

మన ప్రభుత్వమువారీ సంఘమునకు సహాయముగా యిదివరకిచ్చిన ౨౫ వేలరూపాయలు చాలకపోయినందున మరి ౨౫ వేలరూపాయలిచ్చుటకు ప్రభువుగారి ఆజ్ఞ అయినది.

వెలుతురువన్ను తగ్గింపు ఉపపాదన

శ్రీ పింగిలి వేంకటరామరెడ్డిగారి సూచన ప్రకారము ఈ ఉపపాదన పురపాలకసంఘమున ౨౦ అక్టోబరునాడు ఆలోచింప బడవలసియుండెను. కాని పురపాలకసంఘపు నాజము గారి అనారోగ్యతవలన ఆనాటిసభయే ఆపుబడినదని తెలియుచున్నది

రాకుమారి దుర్రేషహవారుగారు

నాంపల్లి స్త్రీలకాలేజియందు ౧౪ అక్టోబరునాడు స్త్రీల వినోదప్రదర్శనము జరిగినది. ఉపాధ్యాయినులు విద్యార్థినులు చాలమంది పాల్గొనిరి టికెట్లుపెట్టి ద్రవ్యమువసూలు చేయబడినది. దీనిఅధ్యక్షత మన రాకుమారిగారు వహించిరి. వీరు ౫ గంటలవేళవచ్చిరి. ఘనముగుస్వాగతము ఇయ్యబడినది. నాట్యములుగానములు మనోహరముగ జరిగినవి రాత్రి ౭ గంటలకు రాకుమారిగారు వెళ్లిరి. అపైన స్త్రీలు రాత్రి ౧ గంటవరకు వెళ్లుచునే యుండిరి.

బెంగుళూరు విద్యార్థులతో ఉస్మానియవారి పోటీ

ఉస్మానియాకాలేజి విద్యార్థులు బెంగుళూరు కాలేజనుండివచ్చిన విద్యార్థులతో వక్తృత్వమున పోటీసల్పిరి. విషయము. "ప్రపంచము వృద్ధిమార్గమున నున్నది?" అనునది. ప్రొ. అబ్దుల్ హకీంగారు అధ్యక్షత వహించిరి.

ఎవడోబ్రతికియున్న మేకను చెఱిచినవాడు

గత శుక్రవారమునాడు ఉదయము నాంపల్లిదర్గా వాడిగ్గఱ ఒకమేక స్పృహతప్పి పడియుండగా పైభాగమును అల్సిపడియుండగా ఆనేకులు జనులువచ్చి చూచుచుండిరట ఆ మేక నాంపల్లిలో నేయుండు ఒకగొల్లవానిదట. ఆమేకవిషయమై వివరములు విచారించగా సుడువారము నాడు రాత్రి ఆ మేకను మనుష్యస్త్రీనిగా చెఱచినట్లు ఎవరో చెఱిచిరని అనుమానింపబడుచున్నది. ఆరాత్రి ఆమేక మఱునాడు ఉదయము జనులకగపడినచోటనే యుండగా ఒకడు దానిని మరెచటికో లాగికొని పోవుచుండినట్లు చూచిరట. ఆమేక అతనిదికాదో లేక కొనిపోవుటకు తీసికొని పోవుచున్నాడనుకొని చూచినవాడనుకొనెనట ఆమేకను అనుష్ఠమును పెట్టిమేటవద్ద చెఱుపునద్దను తీసికొనిపోయెనట. అక్కడ ఏమిచేసెనో ఏమోకాని జనులుమాత్రము దాని నాతడు చెఱచెనని వాడుచున్నారు. ఉదయ మాచెఱుపునద్దకే మేకమరలి పారిపోయెను. శుక్రవారము తెల్లవారి మేక యుండుటనుబట్టి అదిచెఱుపబడి యుండెనన్నుని అనుమానింప బడుచున్నది

మేకయొక్క యజమానియగు గొల్లవాడు పోలీసువారికి మొఱపెట్టుకొనినాడు. మేకచనిపోయినది. నేరస్థుడింకనునుపట్టుబడలేదట.

పుస్తకముల రిజిష్టరీ

ఈక్రింది పుస్తకములను ప్రభుత్వమువారు రిజిస్టరు చేసికొనిరి.—

(౧) హైన్స (ప్రకృతిశాస్త్రము) ప్రథమ పుస్తకము. శింధార్కరు, జగన్మోహనలాల గార్ల కృతము.
(౨) ద్వితీయ పుస్తకము
(౩) ఫస్లీ, ఈసవీశకముల ౧౦౦ సంవత్సరముల తఖ్తిం (పంచాంగము) వెంకోబరావు కృతము.

శ్రీమేసర్ లాడ్జు

ఈసంఘమువారి సభ ౧౬ అక్టోబరునాటి రాత్రి సమావేశమైనది. సభాసదులు నానాత్రాంతనుల వచ్చియుండిరి.

గణపతుల ఊరేగింపు

౧౬ అక్టోబరునాటి రాత్రి నగరములోని పాతఖబూతరఖానానుంచి మిగులవైభవముగా నిది ౭ గంటలనుండి యారంభమైనది. ౬ గంటలవరకు వివిధప్రదేశములలోని గణపతులు ఒకచోటికి తేబడెను ముందు ఒకగుఱ్ఱపురౌతు ఎఱ్ఱజెండా పట్టుకొని వెళ్లుచుండెను దానివెనుక బొంబాయి భజనలు పాడుచుండిరి మొత్తము ౧౨ గణపతులుండెను ప్రతి గణపతి ముందును భజనలు, కసరతు ప్రదర్శనములు జరుగుచుండెను. పోతవంతెనవరకు పోలీసువేర్పాటులు బాగుగా నుండెను ఊరేగింపువెంట పోలీసులు జాగరూకతతో కొంచియుండిరి. మూడువాల్గు మసీదులు దారిలోవచ్చెను వానిముందర బాజా ఆపబడినది కాని భజనలు సాగుచునేయుండెను.

కార్వానులో వైద్యశాల

నగరములోని ఈప్రాంతమున నొకవైద్యశాల కట్టుటకు ౩౫వేల రూపాయలు మంజూరైనవి.

సికింద్రాబాదులో ప్లేగు

ఆరంభమునుండి ౨౦ సెప్టెంబరు వరకు వ్యాధిగ్రస్తులు ౨౩గురు. చనిపోయినవారు: ౨౨.

ఉద్యోగము పొడిగింపు

నవాబ్ అక్బర్ యార్ జంగు బహద్దరు, హైకోర్టు న్యాయాధిపతిగారి ఉద్యోగకాలము ఒక సంవత్సరము వరకు పొడిగింపబడినది. ఇది మన ఘన ప్రభువుగారి ఆజ్ఞ

శాసన నిర్మాణసభల ఎన్నికలు

రాబోవు శనివారమునాడు ఈ యెన్నికలు హైకోర్టులో జరుగును. అధ్యక్షుడు రాజకీయ సమస్యను యెడ్డగు సభాసదులను ఎన్నుకొనెదరు.

దానములు

మన ప్రధానమంత్రిగారి ఆజ్ఞానుసారము ఈక్రింది దానములు ప్రభుత్వమువారిచ్చినారు —

[౧] సయ్యదుమహమ్మదుసాహెబ్ కాను	రు.	౩౦.
[౨] ఖుదాయిన్నీసా బేగం		౫౦౦
[౩] సయ్యదాలీ		౧౫
[౪] సయ్యదుమతీమొద్దీన్		౨౫
[౫] కాలేఖాన్ సా॥		౨౦
[౬] షరీఫాన్		౩౦
[౭] హైరున్నీసా బేగము		౫౦
[౮] కాశీబాయి బ్రాహ్మణి		౨౫
[౯] డి. మహదయ్యాత్రకుడు		౩౦.

౭ శ్రీ. రాజా ఇంద్రకరను గారు

౧౭ అక్టోబరునాడు వీరు కీర్తిశేషులైరి. వీరుగారు మహారాజా కిషన్ పర్షాదు కంతె గారికుమార్లు. గొప్పఉద్యోగములు చేసినవారు.

భారతి చంద్ గారు

ప్రధానమంత్రిగారి అల్లుడగు ఇక్బాలుచందుగారి సోదరులు. వీరు ఇంగ్లాండు ౧౬అక్టోబరునాడు వెళ్లిరి. పలువురు స్టేషనువద్ద వీరిని వీడ్కొలిపిరి

లావారిసిమాలు అధికారము

ఈక్రిందివారికి వారివారి నేటులలో లావారిసిమాలు తీసికొను అధికారములు దొరికినవి:—

(౧) అక్బరలీఖాన్ సా॥ జాగీర్దారు సర్కారు భోగ రాజాపేట దగ్గిర
(౨) ముస్తఫాఖాన్ సా॥ , నందకపల్లి, పంగురాం నర్సాపురు దగ్గిర.

లోధేవాడి గణపతి ఉత్సవము

ఈ ఊరేగింపు ౧౬అక్టోబరునాడు మిగుల వైభవముగా జరిగినది. లోధేవాడి, సీతారాంపేట గణపతుల మొత్తము ౨౧ ఈఊరేగింపుగోనుండెను. దీనిలో ౬ వేల హిందువులు కూడియుండిరి, రాత్రితొమ్మిదిగంటలకు నదివద్దకిచేరి గణపతివిసర్జనము జరిగినది పోలీసు ఏర్పాటులు బాగుగా నుండెను. అందునకు కృతజ్ఞతాసూచకముగ కొత్వాలుగారికిని ఇతరమున్సిపలధికారులకును గణపతి పూలహారములు ఇయ్యబడినవి

మద్రాసు కాపునంఘమునకు ప్రధానమంత్రి గారి విరాళము

గొల్లకిడికి దగ్గరయున్న పైసంఘమునకు ౧౫ అక్టోబరునాడు మహాగౌరవనీయులగు మన ప్రధానమంత్రిగారు రాత్రి పదిగంటలవేళ ప్రయాణముచేసి ౫౦౦ రూపాయలు కానుక అర్పించిరి. ఇది శ్రీవారి ఔదార్యమును తెలుపుచున్నది.

ప్రభుత్వాతిథి గృహములో ఉస్మానియా ఉపాధ్యాయుడు

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు మొర్సి గారు ౧౯అక్టోబరునాడు ప్రవేశించిరి

గోలకొండ పత్రిక

(శ్రీభావనామ సం॥ భాద్రపద శు॥ ౧

సోమవారము

ఉస్మానియా ఆస్పత్రిరోడ్డు

ఈరోడ్డువలన ఆస్పత్రిలోని రోగులకు చెవులు గింగురుబోవు జట్కావాలాల రంతుల వలన నానాజంతువులవలె ఓండ్రపెట్టు మోటారు హారన్ల ధ్వనుల వలన యితర బాటసారుల వలన చాల అనారోగ్యస్థితి యేర్పడుచున్నదని నార్మన్ వాకరుగారి ప్రజల సమర్థనము చెవిటివానిముందు శంఖూది నట్లయినది. మా యభి ప్రాయమున ప్రభుత్వము వారు నార్మన్ వాకరుగారి యభి ప్రాయము ప్రకార మాచరించుట మంచిది. అంతేకాదు. నార్మన్ వాకరుగారు బీమారీల పక్షమున ప్రభుత్వమువారి నింకను హెచ్చుగా విచారింప దగినదే, మన నయాపూలు వద్దనుండి రోడ్డుకు అటు ముస్లింజంగు పూలువరకు మూసి రెండుప్రక్కల గేట్లుపెట్టి ఆరోడ్డు కేవలము ఆస్పత్రి రోడ్డుగా నుపయోగించవలెను. మరియు రోగులు సాయంకాలములందు తిరుగుటకు గాను ఆభాగము ప్రక్కనుండి మూసీలోని తోటను కూడ ఆస్పత్రికే కలుపవలెను. మన ప్రీతిపాత్రులైన రోగులకు ఇంతమాత్రమైన చేయరాదా? వారి కారోగ్యము కలుగుటకు మనశ్శాంతి, ఆనందము, సౌకర్యము, సద్వ్యోవిచారణ, పరామర్శ యివి మందులకన్న హెచ్చు అవసరము కావున మాసూచనను నార్మన్ వాకరుగారాదరింతు రనియు, వారు ప్రభుత్వమువారినుండి యింత మాత్రము సాయము గోరుదురనియు నమ్ము చున్నాము.

వృత్తివిద్యలు

ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు వృత్తి విద్యలను నేర్పు ఏర్పాట్లుచేయు విషయమున ప్రజావసరములను గమనించి, తగిన ఏర్పాట్లు చేయుటయందు శ్రద్ధతో పనిచేయుచున్నారు. వృత్తివిద్యల నేర్పు కళాశాలలో ప్రొఫెసరుగా పనిచేయుటకు వృత్తివిద్యలయందు ప్రవీణుడగు నొకరు జర్మనీనుండి పిలిపించబడినారని ఆంధ్ర పత్రికకు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

మనరాష్ట్రమునకూడ మన ప్రభుత్వము వా[...] ఊరకుండుటలేదు. వాణిజ్యపారిశ్రామిక శాఖ,క్రింద చేతిపనుల ప్రోత్సాహమునకు గాను గృహపరిశ్రమసంస్థయను పేరనొకటి స్థాపింపబడియున్నదని తెలిసియే యున్నది. వాణిజ్య పారిశ్రామిక శాఖవారి ౧౩౪౨ వ ఫసలీ నివేదికలో ఈసంస్థ తృప్తికర ముగ పనిచేసినట్లుకలదు. వరంగల్లులో ఖైదివాసీల కార్ఖానాకూడ తృప్తికరముగ పనిచేసినది. ఆ పారి శ్రామిక శాఖవారు అవసరమైనవారికి పరిశ్రమకు సంబంధించిన విషయములలో ఉచితముగ సలహా నిచ్చుచున్నారు.

కాని ఇంతమాత్రము ఈప్రస్తుత పరిస్థితు లలోచాలదు. మొదట స్త్రీయులలో వివిధ పారిశ్రామిక వృత్తుల సంబంధమగు సపిసతమ జ్ఞానము వ్యాపించుట అవసరము. లేనిచో మన రాష్ట్రమందే పరిశ్రమనైనను స్థాపించుచో దాని జరుపుటకు యితరరాష్ట్రీయులపై ఆధారపడవలసి వచ్చును. కాబట్టి మనప్రభుత్వమువారు వివిధపరి శ్రమలకు ప్రోత్సాహమిచ్చుటతో పాటుగా వృత్తి విద్యలునేర్పు కళాశాల నొకదానిని ఉస్మానియా విశ్వవిద్యాలయానుబంధముగ కేంద్రసంస్థవలె స్థాపించుట మంచిదనుకొనెదము.

ఆంధ్ర విశ్వ విద్యాలయములో వృత్తివిద్యలు

జర్మనీ యూదు ప్రొఫెసరు లడ్విగు రాక

విశాఖ పట్నం, సెప్టెంబరు ౨౭:–

డా॥ ప్రొఫెసరు లడ్విగువుల్ఫు గారు నిన్నరాత్రి బొంబాయినుండి యిచ్చటికి వచ్చిరి. వీరు జర్మను దేశీయులు; యూదులు. ఇచట ఆంధ్రవిశ్వవిద్యాలయములోని జయపూర మహారాజా సైన్సుకాలేజియందు ప్రొఫెసరుగా సాంకేతికవిద్య బోధించుటకు నియమింపబడిరి. వీరు ఉద్యోగమున్ స్వీకరించుటకై ఉపాధ్యాయులగు సర్ రాధాకృష్ణనుగారు, విశ్వవిద్యాలయ [...]గారు, [...]గారు, [...]గారు, సైన్సుకాలేజి ఉద్యోగులును, వాల్తేరు స్టేషనువద్ద వారికిస్వాగత మొసంగిరి. ప్రొఫెసరు వుల్ఫుగారి సహకారమువలన సైన్సు కాలేజి యొక్క ఖ్యాతి వృద్ధిచేయబడును.

—ఆంధ్ర పత్రిక

గణేశోత్సవములో బోగమువాండ్ల ఆటలు

(ఒకవిలేఖరి)

హైదరాబాదు (దక్కన్), ౧౯–౧౨–౪౩:–

హుసేన్‌సాగర్ దర్గా అక్కన్నబాగులో గణేశచతుర్థి రెండు దలుకొని గణేశపూజలు జరిగినవి. ఆరాత్రికి మొన్న గురువారము ద్వాదశినాడు గణేశుని అంపకాలు జరిగినవి. ఈసందర్భమున గణేశుని విగ్రహముల పెటిలోకలుపుటకు తీసికొనిపోవుట మహోత్సవములు జరిగెను. ఆఉత్సవములలో రాజశ్రీ బాలకిషన్ నరసింహాగారి గణేశుని ఊరేగింపుకూడ యుండెను. వీరిఊ రేగింపునకు కొరవాడనుండి బోగమువాండ్రను రప్పించిరి. దేవునిముందు కొందరు భజనలు చేయుచుండిరి. భజనలకుముందు బోగమువాండ్ర కోలాటలు పాటలు జరుగుచుండెను. ఈ బోగమువాటలుపాటలు యిదివరకు రాజశ్రీనరసింహాగారు ఎన్నడును జరిపియుండలేదు. ఇట్లు జరుగుచుండగా మధ్యలో ఒకచోట బోగంవారి కోలాటముయొక్క ఆనందము ననుభవించుటకై భజనను అపుమనిరట. అంతట అందులోనొక యువకుడు, రఘునాధసింగు అతడు [...]. ఎప్పుడు జరుగు భజనను ఈనాడు క్రొత్తగావచ్చిన బోగంవాండ్రకొరకై ఆపుటమంచిదికాదు అందువల్ల ఆపరాదు. వారి పాటకు వారిని ఆడనిండు మా పాటకే మేము భజనచేసికొనెదము అని చెప్పిరట ఇందుపై మామగారికి కోపమువచ్చెను బోగంవాం డయిన [...] వారికికూడ కోపమువచ్చెను కాబట్టి భజన ఆపివేసెను. ఇందువల్ల యువకులకు అసంతృప్తి కలిగినది. భజనోత్సవాలకు దేవునిముందు బోగమాటలును, ఆబోగంవారి చుట్టు మగ్నులై చేరుట యసహ్యముగనున్నది

ప్రొఫెసరు గోకాకుగారు

ఖమ్మమెట్టు కాలేజి ప్రధాన అధ్యాపకులగు వీరు కొన్ని దినములిచటనుండి మరల పునావెళ్లిరి

ఉస్మానియా హాస్టల్ల మార్పు

ఇవియన్నియు ౧౧ ఆబాదనుండి అద్దెకిమెట్టునకు మార్పబడుచున్నవి

అగముగాతిరిగే పశువులనిర్బంధము

రోడ్డుమీద విచ్చలవిడిగాతిరిగే పశువులను పట్టుకొని ఆదొడ్డిలో అప్పగించవలెనని బల్దియా కొత్వాలుగారి ఆజ్ఞ అయినది.

ప్రభువుగారికి సుల్తాను [...]సింగుగారి కానుక

(క్రొత్తగా అనుగ్రహింపబడిన [...] ఈసందర్భములో వీరు స. ఘ. వ. ప్రభువుగారికి కానుకయు) [...]ంచి గౌరవముతో దిరి. మిత్రులందరికి పుష్పహారములిచ్చి సత్కరించిరి.

టప్పానాజం సా॥ [...]రా

వీరు నాందేడు ఔరంగాబాదు [...] దారోగాపై చా రు. ౨౮ ఆబాదనుండి తిరిగిరాగలరు.

నిజాం రాష్ట్రములో ప్రత్తిపంట్లు (౧౯౩౪-౩౫) ౧౩౪౩-౪౪ ఫసలీ

మొదటి నివేదిక

(౧౯౩౧–౧౯౩౨) లో అంతమగు ౫ ఏండ్లలో ఈ రాష్ట్రమునందు ప్రత్తిపంటక్రింద నుండిన భాగము పై బడిన యిండియాదేశములో అత్రిప్రదేశమునందు మాటికి ౧౮ [...] వంతున గలదు.

యీనివేదిక ఖరీఫుపత్తి ఆను దానిక్రింద యున్న ప్రదే శాల్యము సమగ్రాభ్యము, యిప్పుడు అదెపు ఎట్లున్నదియు తెలుపుచున్నది.

ఇంతవరకు అందిన లెక్కల వలన ఖరీఫు ప్రత్తి క్రింద ౨౪౫౧౪౭ ఎకరాలున్నవి. గత సంవత్సర మిదే యితువులో ౨౫౦౩౬౭ ఎకరాలుండెను; అనగా గత సంవత్సరమునకంటె ౧౪౫౭౨౨ ఎకరములు తగ్గినదనియు నూటికి ౧౦ కంటె ౩౦.౨౩ ఎకరాలవంతున తగ్గినది. దీనికి కారణము వర్షము లు చాలినంత కురియకుండుటచే పంటకు భూమిని దున్నుట కొన్ని చోట్లలో ఆలస్యముగ ప్రారంభింపబడెను; మరికొన్నిచోట్ల లో అసలే భూములు దున్నబడలేదు. రెండు తాలూకాలలో మాత్రము వర్షముచే దిత్తుటకు ఆటంకమయ్యెను.

వర్షము సకాలములో కావలసినంత కురిసిన కొన్నితా వులలో మొలకలెత్తుట తృప్తికరముగ నున్నట్లు తెలుపు చున్నారు.

తోటవిందు

నాలాపాణీ నవాబ్ మొజ్జంషాహెరాగారికి ఆరామ్‌మె బల్దియా (నగరాభివృద్ధి) కార్యాలయ కార్యులు తోటవిందు చే యుచున్నారని తెలిసినది.

ఆసఫీధ్వజము

మీరుమహబూబ్‌నగర్ కార్యనిర్వాహక సభవారిచే ఈక్రింది తీర్మానము ౧౭ ఆబాను అంగీకరింపబడి నవాబ్ మెహదియార్ జంగ్ బహద్దరు పొలిటికలుమంత్రిగారిసన్నిధికి పంప బడినది:—

“ఆసఫీధ్వజము మనదేశీయులను జాతీయమగు ఆను చిహ్నము. దీనిక్రింద ౧,కోటి ౪౫ లక్షలప్రజలు సుఖ శాంతములతో జీవయాత్ర గడుపుచున్నారు. మన నగరము హిందూదేశములోని నాల్గవనగరముగా నెంచబడుచున్నది ఇది గర్వింపదగినవిషయము ఇట్లుండియు మనదేశము నాగరక రాష్ట్రములలోచేరవదగా నుండి యీ యీధ్వజమును పావను దారాళముగా నెగురవేయుచు నుపయోగించుకొనుటకు అను జ్ఞలేకయున్నది. “యూనియను జాకు” (ఆంగ్ల ధ్వజము) హిందూదేశములోను అందునలోను ప్రతిపౌరుడును నిరభ్యంతరముగా నుపయోగించుకొనగలడు కనుక మీరుమహబూబ్ ల యీసభవారు నట్టియనుజ్ఞకొరకు స. ఘ. వ. ప్రభువుగారి నుండి లభించుటకు యెన్నగావలసినదని మీరు దీనిమూలమున ప్రభువునకును ప్రజలకును ప్రేమానుబంధము దృఢతరమగునని యు ప్రార్థించుచున్నారు

మరియొక తీర్మానము

మీరుమహబూబ్‌నగర్ ఈకార్యనిర్వాహకసభవారు హైదరాబాదు ప్రజలను ప్రార్థించునదేమనగా మన ఘనత ప్రభువుగారి రజతోత్సవము మహావైభవముగా జరిపి, మనప్రభువుగారికి ప్రజ లనునగల సంబంధము యీవత్సరపంచమునకును మార్గదర్శక ముగానున్నదని ప్రకటించువిధాయకమై యున్నది

ఈసభవారు, ప్రచురణాధ్యక్షులు (నాజిమొహ మూ ఖామూశె అమ్రో గారిని ప్రార్థించునదేమనగా ప్రభువుగా రి రజతోత్సవము ఏర్పాటులచేయుటకై నిర్మింపబడిన కమిటీ యొక్క అధ్యక్షునిపేరును కార్యాలయముండుచోటును ప్ర జలకందరికిని తెలియునట్లు ప్రకటింపవలయును.

పైతీర్మానములు శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారి వలన ఉపపాదింపబడి ఏకగ్రీవముగా నంగీకరింపబడినవి

వివేకవర్ధనిలో చౌచౌ ప్రదర్శనము

గత సోమవారము నాడు హైదరాబాదు నాట్య కళోపాసక సంఘము యాజమాన్యమున హైద్రాబాదు నగరమందలి వివేకవర్ధని థియేటరులో చౌచౌ ప్రదర్శనము జరిగెను. పైకళోపాసక సంఘమిటీవలనె కొందరు ఉత్సాహవంతులగు యువకులచే ఆంధ్రులందరు ముఖ్యముగా, నిజాం రాష్ట్రాంధ్రుల యందు నాట్యకళను వృద్ధి దశకు తెచ్చి నాట్యకళయందభిరుచిని వ్యాపింపజేయు నుద్దేశ్యముతో స్థాపింపబడినదై యున్నది.

చౌచౌ ప్రదర్శనమందు చంద్రగుప్త, కృష్ణ తులాభారము, చిత్రాంగి, ఉల్టాసీదా, మధుసేవ, రామదాసు, సర్వాణిఅను నాటకములనుండి ప్రదర్శకులకు మనోహరములని తోచిన కొన్నిరంగములు చూపబడెను. ఇందు కృష్ణతులాభారమునందు కృష్ణతులాభారరంగము ఎక్కువ కాలమును ఆక్రమించినది. ఈరంగము, అనేకులగు ప్రేక్షకులకు రుచించియుండును. నారదుని సంగీతము ప్రశంసింపదగినది. సత్యభామా పాత్రను గ్రహించిన వారు భావపోషణమందు వృద్ధికి రాగలవారుగ కనబడినారు. అన్నిటి కంటెను ఎక్కువగ హృదయమును తన్మయత్వము నొందించినరంగము రామదాసు నాటకములోనిది రామదాసు కారాగారమున బంధితుడై రాముని దలపోయుచుండు ఘట్టమిది. ఇచట రామదాసు పాత్రధారి రాముని యందలి భక్తి భక్తుల శోకోద్రేకపారి భగవంతునిపై వచ్చుకోపమును అద్భుతముగ ప్రదర్శించినాడు. కారాగారము నందలి జవాను హాస్యమును చక్కగ ప్రదర్శించినాడు.

హైద్రాబాదు నాట్యకళోపాసక సంఘము వారికి ముందుకు ఒక సూచన వారు నాట్యకళను రక్తి కట్టించుదానినిగ పోషించి కాపాడుటయే తమ ప్రధాన లక్ష్యముగ నుంచుకొనినచో తుదకు ధనవిషయమున లాభముకూడ వారికి తప్పక లభించగలదు. అట్లుగాకఏదోయొక విధమున నాట్యకళ పేరుతో ధనార్జనము ప్రధాన లక్ష్యమునుగ జేసి కొందరేని నేను పుట్టకొవుల అనేక నాట్య సమాజములు పుట్టిగిట్టుచున్నట్లే వారి గతియునగును. మనహైద్రాబాదు నాట్య కళోపాసక సంఘమువారు మనరాష్ట్రముయొక్క కీర్తికి నాట్యకళ శాఖలో పోషణ నిత్తురుగాక!

గో. సం. సం

హైదరాబాదులో "చౌచౌ" ప్రదర్శనము

హైదరాబాదు నాట్యకళోపాసక సంఘమువారి కళాభివృద్ధి చిహ్నములు.

[ఏ. శ్రీ యం. రావు బి యస్. సి.]

రాజమండ్రి హిందూనాటకసమాజంవారు కాళిదాస గరల్ నాటకమును ఇక్కడ ప్రదర్శించినతరువాత మళ్లీమొన్న „హైదరాబాదు నాట్యకళోపాసకసంఘము" వారు „చౌచౌ" ప్రదర్శించారు ఈ మధ్య ఆకేమచిత్రమోగాని ఆంధ్రదేశంలో నాట్యకళనుగురించి, నటులనుగురించి పెద్ద హడావుడి జరుగుతోంది పెద్దపెద్దవారు జోక్యంకలిగించు కుంటున్నారు. ఈ హడావిడిలో ఈ చౌచౌ చూచిందరు వాత హైదరాబాదులో కూడా ఆ తుఫాను ప్రవేశించిందని స్పష్టపడుతోంది. ఇంతహడావిడి జరిగినా, ఇన్ని టాకీలు యూరిపా ఆంధ్రదేశంలో యున్నాను కళాభివృద్ధికి పాటుపడుచున్నట్లు అగపడదు ఎంతోమంది ప్రఖ్యాతిబడసిన నటశేఖరులున్నారు కాని ఏంలాభం వారు యెప్పటికీ పాతనాటకములనే ఆవృత్తి చేస్తారు నవీననాటకరాజము అను ఎందుకు ప్రోత్సహించరో నాకేతెలుసు

కళోపాసకసంఘమువారు మాత్రం ఈ విషయాన్ని ఆమలులోకి తెచ్చారు. వారు ప్రదర్శించిన చౌచౌ హైదరాబాదునందు మొదటిసారి ప్రేక్షకులయందరునూ తనభావాల్ని ప్రదర్శించింది. గతసోమవారమునాడు నా యంత్రం వివేకవర్ధని థియేటరులో ప్రదర్శించారు ఈ ప్రదర్శన్ని చౌచౌ అంటే ఏమిటో సామాన్యంగా ఎవరికీతెలియదు చదువుకున్న వారికి కూడా అలాంటిసందర్భములో హైదరాబాదు నందలి తెలుగువారి ఉహాలు తలపెట్టారి ఆ ప్రదర్శాన్నిగురించి, ఏమిటది సమాజమా. విరామవిలాసభవనో అయితే వనకామంతు ఆలోచించక అనాడు అమావాస్యనైన తీసుకరమ్మనికబురం తెత్తారు తమకూతుర్లని అత్తవారింటికి మననిండలేరు అండి ఆట్లావుండదేమున్నాయి ఇక్కడతెలుగువాళ్లబ్రతుకు,

అదేమిటోగాని ఈ సంఘమువారు అడ్వర్టైజ్మెంటు (ప్రకటన) దగ్గిరనుండే నూతనత్వాన్ని స్వీకరించారు ఇది మొదటిసారిఅవడంచాత బాగా శ్రద్ధతీసుకొని ప్రతిమాటా పెద్దపెద్దకాయితాలంటించి డాంభికంగా అడ్వర్టైజ్ చెయ్యవలసివుండేది. అల్లాచేస్తేగాని మనవారికంతగా నచ్చదు ప్రదర్శనము. ఇహ ప్రదర్శాన్నిగురించి వ్రాస్తాను.

౯-౧౫ నిమిషాలకు ప్రారంభించారు కార్యక్రమము చంద్రగుప్తనీతితో మొట్టమొదట అంతగా లేకపోయినా తర్వాతమాత్రం బాగా నేసించారు ప్రేక్షకులు, ఆనాటికార్యక్రమములో అన్ని యొనిమిదసీనులు వాటినన్నిటిని క్రమంగా తీసుకొని చర్చించాలంటే ఈ కాయితాలచాలవు ఆనాటి ప్రజలకీనచిననాటకాలంటే పలావంటామో బాగాఆర్షమయింది శ్రీకృష్ణతులాభారము. రామదాసు మొదలగు సీనుల ప్రేక్షకుల్నంతా ఉత్సాహంలో ముంచేసాయి, సోదరీమణులందరు తులాభారప్రసీనునుచూచి ఆవేశంతో ఏడ్చాస్తున్న పిల్లల్నికూడా లెక్కచేయుటలేదట. శ్రీకృష్ణునివేషమును ధరించిన శ్రీయుత విశ్వేశ్వరరావుగారు దీనికి ముఖ్యకారణము. వారిగానము వృద్ధుడుగా శ్రీకృష్ణునికి తగినట్లుగా ఉండింది. వారువేషమునుతీసికొని వృద్ధుడుగురంగా డే గారి

చౌచౌ ప్రదర్శనం

హైదరాబాదు, ౧౯౩౮ --

ది హైదరాబాదు హిస్ట్రియానిక్ అసోసియేషన్ వారు, అంటే హైదరాబాదు నాట్యకళోపాసక సంఘమువారు ఈ సోమవారంనాడు వివేకవర్ధనిథియేటరులో ఒక చౌచౌ, అదొకసారి తులాభారంలోంచి ఒకటును, రామదాసులోంచి ఒకరెండు అట్టాఅట్టా నాటకానికొకసీను, వీరైతే సీనున్న రచో అప్పన లాగారు రామదాసు, కృష్ణుడుపాత్రధారియగు విశ్వేశ్వరరావు తనసహజగంభీరగానముతో సభ్యులను ఆనందింపజేశారు చిన్నవాడయినా రామదాసుజైలుసీనులో, ఆ దుర్భరవేదన, ఆబిడ్డలగలని విచారించుట, రాముని „ఎవడబ్బసొమ్మని కులికేవు రామచంద్రా" అనుపట్టునను, „తెమ్ము నా ద్రవ్యమంతియు తెమ్ము" అని ధిక్కరించుటలోను, తన నటనాశక్తిని వెలువరించాడని చెప్పాలి సంకే. మిగిలినవారిలో వెంకటరత్నం, బి. కృష్ణారావుగారు సభ్యుల ప్రత్యేకమన్ననలకు పాత్రులైరి. నటులు పిన్నలు, అందులో ఆనుమానుకాబట్టి చాలాబాగానే ఆడారని చెప్పవచ్చును. చివరకి శ్రీమాడపాటి హనుమంతరావుగారు ఒక చిన్నఉపన్యాసాన్ని నటులను ప్రోత్సహిస్తూ దొర్లించారు.

ఒకప్రేక్షకుడు.

పాటలను పాడునప్పుడు అరంగస్థలం అటూ ప్రేక్షకులూ వివశులౌ రంగస్థలమునే భావించారు ప్రేక్షకులంతా. వీరు, ధీరులు, రామదాసు వేషము వేసి అతి ప్రఖ్యాతిగాంచి అనేక బిరుదములను సంపాదించి, నాట్యకళలో మాఅంత ప్రవీణులు లేరని అనుకొనే రంధరకే వరకు ఎన్నో కేట్లు ఆగాగావేసారు. రామదాసుకు శ్రీరాములయందుండు భక్తి ఆయన కళ్లలో: మొఖంల్లో స్పష్టంగా అగుపడుతూ ఉండేది. వారి అభినయశక్తితోను, వారి గానము ప్రేక్షకులలో ఒకవిధమైన ప్రోత్సాహం కలిగించింది. సాధారణంగా ప్రఖ్యాతిగాంచిన నటులందరివద్ద ఈగాన శక్తియనేటి Trampcard (ట్రంపుకార్డు) ఉంటుంది దానిసహాయమువల్ల వారు తమ అభినయాన్ని కప్పిపుచ్చుతారు. శ్రీయుత విశ్వేశ్వరరావుగారు ముందుముందు తెలుగులో వికిరాగలరని ఆశిం[illegible]న్నాను.

ఈ సీను ముగియడంతోనే శ్రీయుత సురభి వెంకటాచలంగారి చిత్రాంగినుండి ఒకాదృశ్యాన్ని ప్రదర్శించారు. అంతవరకు అతిమృదుమధురమైన సంగీతములో మున్నుతేలియున్న ప్రేక్షకులలో ఈ గానములేనిసీనును ప్రదర్శించి మెప్పుబడయుట మిక్కిలి కష్టం, అందులో వారుకృతార్థులైరి. కాని అటువంటి అపహాస్యమైన భాగముతో ప్రేక్షకులలో ఎవరికీ రాలేదని నా ఊహ. సారంగధరుని makeup వేషము దానికి ముఖ్యకారణము, ఆ సీనులో ఎన్నిలోపాలున్న (అవి అనవసరమైనవి కావు) వారివేషము చూచినప్పుటికి అవన్ని దూరం పోతాయి. జగన్నాధం చిత్రాంగిపాత్రకు తగ్గట్టుగా ఒహావృత్తిరంగ్రామీ, చిత్రాంగి విచిత్రమైన చర్యలకి, కొరకాలని వెతకుచు విరహావేదనచే తల్లడిల్లుచున్న సారంగధరుడికి పంపిస్తాడు అదిసారంగధరునిచూచి పాపము చిత్రాంగి ఎంతకష్టములోనున్నదోయని తలచి వెంకాయిముండలో విరించక చిత్రాంగి అంతఃపురానికి పరుగెత్తుతాడు, సారంగధరుని చూడడంతోనే వొచ్చావా నాకోసమే...అని తిరస్కారప్రేమనంతా చిత్తరుంది. అపుడు సారంగధరుని అభినయం కన్నులకట్టేంది ఈ కళోపాసకసంఘమువారు ఈ చిత్రాంగి నాటకాన్ని అచిర్యదలో ప్రదర్శిస్తామని ప్రచురించాముకరపత్రాల్లో. వారుఅటుచేసినయెడల నిజంగా నూతనత్వం ఆంధ్రనాటకరంగంలో చేకూర్చినవారవుతారు. వారు విద్యార్థుల నిమిత్తం ఆనాటకాన్ని అచిరకాలంలో ప్రదర్శించాలని ప్రార్థిస్తున్నాను.

[illegible] అభినయాన్ని చూపించే సీనులు రెండు మూడే వున్నాయి. అవి వచనంలో అందులో ప్రాముఖ్యత కల్గినవన్ని పౌరాణిక నాటకాలు. వాటిలో అభినయశక్తి అంతగా కనుపించదు: గానమే ప్రధానము. బాగా చక్కగా, పాడావంటే చాలా కీర్తి సంపాదిస్తాడు నటుడు. వచన నాటకాలలో అలాకాదు వారివద్ద Trampcard అనేదుండదు. అటువంటప్పుడు నటుడు అభినయశక్తితో ప్రేక్షకుల్ని ఆనందపరుచాలి అట్లు చేయగలవాడే నటుడు. శ్రీయుత [illegible] నాగభూషణంగారి ..[illegible]—[illegible] [illegible] గా [illegible] ఈ సంభాషణలు ప్రదర్శించి తమ అభినయాన్ని [illegible] చేయగలిగారు ఆసీనులో గొప్ప అ[illegible] శ్రీయుత సి యస్ నాయుడుగారు [illegible] ధరించారు [illegible] అభినయానికి ఎప్పుడు సహాయం[illegible] ..చిత్రాంగి.. సీనులోనే చెప్పాను [illegible] చాలా [illegible] మనోజ్ఞంగా అభినయించారు. [illegible] Free [illegible] అభినయంలో [illegible] అన్ని బాగాలుంగా అగుపడ్డాయి. గొప్ప ప్రఖ్యాతిగాంచిన సినిమా నటియగు విశాలపాత్రను శ్రీయుత లక్ష్మణరావుగారు ధరించారు. ఆప్రదర్శనంలో అన్ని స్త్రీపాత్రలలోను ఈ విశాలపాత్రయే స్త్రీయొక్క లక్షణములు అనుబడ్డాయి [illegible] ఈపాత్రను [illegible] వీరి అంగసౌష్ఠవం అంతబాగాలేకున్న చాల సుకుమారమైన [illegible] స్త్రీల వలె తయారైనారు [illegible] నిజంగా [illegible] స్త్రీలను బోలింది వీరుమొదలు చాలా కలాసాగా అభినయించు [illegible] [illegible] అట్లుచేయుటలో [illegible] చాలా శ్రద్ధతీసుకున్నారనుకుంటాను [illegible] అన్ని భాగాలు [illegible] చూస్తుంటాను. [illegible] తాను మహాపతివ్రతయని [illegible] ఉపన్యాసమునకగినప్పుడు వీరి అభినయం చాలా [illegible] ఉండేది. [illegible] అభినయించి [illegible] [illegible] తెలిసికొనిపించారు [illegible]

రెండు [illegible] దసాస్త్రాలను శ్రీయుత బి. [illegible]రావుగారు ధరించారు [illegible] తక్కువపాత్ర అన్నిటిలోను ఈ [illegible] [illegible] పాత్రను [illegible] ఈసంభాషణ [illegible] ప్రేమించి, వివాహమాడే [illegible] న్యాయంగా కేవలం స్వార్థంకోసం ఆయన [illegible] పనిచేసినది. [illegible] [illegible] తమ ప్రార్థ్యప్రేమనంతా [illegible] ప్రేక్షకుల్ని తిలలాడించేటట్లు [illegible] Tragic [illegible] కడుసమర్థుల. [illegible]

[illegible] నటులు, కళను [illegible] తెలుసుకున్నవారు, కాలేజి విద్యార్థులు మన పట్టణంలో ఉన్నారని ఉటంక్క ప్ర

[illegible] దర్శనం[illegible] చేసింది. మీరు ముందుముందు ఆంధ్రనాటకరంగంలో చాలా నూతనవిషయాల్ని చేకూరుస్తారని ఆశిస్తున్నాను. ఈ సంఘంయొక్క కార్యదర్శియగు శ్రీయుత వి. యస్. నాయుడుగారికి, వారి నాట్యకళాభిమానమునకుగాను సల్పినకృషికి ప్రజలతరపున వందనము అర్పిస్తున్నాను. యీ నాట్యకళోపాసక సంఘం చిరంజీవిగా నుండుగాక.

అగ్గిపెట్టెల నిబంధనలు

౧

ఈ నిషానులు మాకు ప్రభుత్వ ప్రకటనశాఖనుండి చేరినవి వాటిని క్రింద వేయుచున్నాము.

నిషాన్ నెం, ౬౪

౧౩౪౩ వ ఫసలీ అబాన్ ౧ వ తారీఖు నెం. ౬౩ను ప్రభుత్వాజ్ఞ ప్రకారము అగ్గిపెట్టెలపైన సుంకములను గూర్చిన నిబంధనలు ప్రకటింపబడెను వాటిలో స్వార్థా ౩ (౧) వల్ల కలుగుఅధికారములను వినియోగించి యిందుమూలముగ్గున తెలియబరచుట యేమనగా ౧౩౪౪ ఫసలీ ఆజూర్ [illegible] [౧౯౩౪ అక్టోబరు ౨౫] తర్వాత మ. ఘ. వ. నిజాంగారి రాష్ట్రములో కార్ఖానాలనుండి పొంపేకాలగల ప్యాకెట్లలో లేక పెట్టెలలో లేక చిన్న పుస్తకములలో తప్ప మరి రొండువిధమునగాని అగ్గిపెట్టెలను బైటపెట్టరాదు.

నిషాన్ నెం, ౬౫

౧౩౪౩ వ ఫసలీ అబాన్ ౧౩ వ తారీఖు నెం. ౬౩ ప్రభుత్వాజ్ఞానసారము అగ్గిపెట్టెలపైన సుంకములనుగూర్చిన నిబంధనలు ప్రకటింపబడెను [illegible] యివ్వబడిన అధికారము వహద్దు ఆజ్ఞాపించుటయేమనగా ౧౩౪౪ [illegible] వ తేదీ (౧౯౩౫ జనవరి ౫ వ తేదీ [illegible] జాంగారి రాష్ట్రములో తగిన అధి[illegible] కొలుగల ప్యాకెట్లలో లేక [illegible] పుస్తకములలో [illegible] మరియొక విధమును [illegible] ము, యివ్వరాదు, అమ్మకటై ఒక [illegible]

నోటు.— ఇందులో ప్రతిదేశ[illegible] ఇతరసంస్థానములను బ్యాండెరోలు [illegible]

గష్తి ౬౬

౧౩౪౪ వ ఫసలీ యొక్క నెం. [illegible] సుంకములచట్టముయొక్క దఫా ౪ ప్రకారమీయబడిన [illegible] అధికారముల్ని వినియోగించి ఆజ్ఞయిచ్చుటయేమనగా, అబాని [illegible] ౧౩౪౪ వఫసలీకి సరియగు ౧ అక్టోబరు ౧౯౩౪ తర్వాత [illegible] [illegible]యుండియా ప్రభుత్వమువారి ౧౩౩౪ వ సంవత్సరపు అగ్గిపెట్టెల (సుంకము) సంబంధమగు నిబంధనలలో [illegible] వ అధ్యాయమునకు [illegible] నిర్ధిష్టపబడిన ప్రకారము బ్యాండెరోలుగల ప్యాకెట్లలోగాని [illegible] పెట్టెలలో గాని, చిన్న పుస్తకములలోగాని తప్ప మరియొకవిధముగాని [illegible] అగ్గిపెట్టెలను నిజాంరాష్ట్రములోనికి దిగుమతిచేసినచో [illegible] ప్రభుత్వవశము చేసికొనబడును.

[illegible] ని [illegible] ఈ యిండియా యొక్క [illegible] చేయుచున్నవి.

—

[illegible] దుష్కృత్యములు"

రష్యావారి [illegible]

హిందుస్థాన్ రాజ్యమున జపాను [illegible] వారు చైనావారినుండి ఆక్రమించుకొని యున్నారు. అచ్చట హంచుకోలో హార్బినులో జపాను పోలీసులు గోలానిహా అను రష్యాదేశీయురాలగు యువతిని క్రూరముగా హింసించిరట. ఈబాలిక చైనీస్ ఈస్టరన్ రైల్వేలో నౌకరిలోనున్నది. ఆ రైల్వేలో కొన్ని బందిపోట్లు జరిగియుండెను. వాటికి [illegible] యువతియు ఆమె తోడుగు మాటలతో కూడి కారకురాలని జపానుపోలీసులచే ఆరోపణచేయబడినది. పోలీసువారు పోయిన ఆగస్టునెలలో ౨౩ వతేది నుండి ౨౭ వతేదివరకు ఆమెపోలీసు ఠాణాలో ఉంచబడెను. ఆమెతానే బందిపోట్లకు కారకురాలనని ఒప్పుకొనునట్లు చేయుటకై పోలీసులు ఈరెండు తేదీలమధ్య ఆమెను అనేకవిధముల క్రూరబాధలు పెట్టిరి. ఆమె వ్రేళ్లసందులగుండా యినుపకడ్డీలదూర్చి [illegible] త్రాళ్లతో ఆవ్రేళ్లను గట్టిగా కట్టివేయ వారును [illegible] [illegible] స్పృహతప్పి పడిపోయెనట. ఇంతేగాక ఆమెతలపైనను, ముఖముపైనను పిడికిటి గుద్దులు అధికముగా తగిలెనట. మరియు ఆమెజుట్టుపట్టి పీకిరి. ఆమెను [illegible] నోటీసిక్షువించిరి.

ఇదంతయు రష్యాప్రభుత్వమువారికి తెలిసినవి. వెంటనే రష్యా ప్రభుత్వవిదేశాంగ మంత్రి (తాత్కాలికమైనను) గారు [illegible] రష్యాప్రధాన నగరమగు మాస్కోలోనుండు [illegible] ప్రభుత్వపు రాయబార ప్రతినిధికి క్రిందివిధముగ [illegible] తెలియపరచిరి.

సోవియటు ప్రభుత్వము తరఫున పేరుజపాను అధికారులయొక్క చర్యలుసరికావని సూచ్చరించు చున్నాను. మీకును మాకును మధ్యసంబంధము చెదరకేయు దుష్కృత్యములు ఇంతటి అగిపోవునని నమ్మకము కల్గించుటకై నివారణాచర్య గైకొనబడునని సోవియటు ప్రభుత్వము ఎదురుచూచుచున్నది"

మన భారతీయులు దీనివలన గ్రహింప వలసినదేమనగా, యితరదేశముల ప్రభుత్వములు ఎక్కడెనో ఏమూలనో తమతమదేశములకు అనుగుణ్యముల మేలకవతో తెలిసికొని అట్టి వివరియొకసారి జరుగకుండునట్లు ఇతరదేశప్రభుత్వములకు ఒత్తిడికల్గించు విషయమున త్వరపడుచుండ మనభారతీయులు జంజిబారుచో సర్వవిధముల ఆస్తులను కోల్పోవలసిన సమయములోగూడ యిండియా ప్రభుత్వమువారు మందగతులుగానుండుటజాడ స్వరాజ్యమును భారతీయులు ఏంతత్వరలోసంపాదించిన అంతమంచిదని మనస్సుకు పట్టగలదు.

అప్పుకై గుసగుసలు

జర్మని, ఆస్ట్రియా దేశప్రభుత్వము - బ్రిటిషుదేశములో ఋణములను సంపాదించుటకై ప్రయత్నించుచున్నవి. ఈమధ్య జర్మనిలోను, ఆస్ట్రియాలలో పెక్కలోలములు జరిగియుండెనుగదా! వాటిని అణచుటకై ఎంతో ఖర్చు చేయబడెను. ఆఖర్చును చెల్లించివేయుటకై పైకముఅవసరమైయున్నది. అందుకే ఈఅప్పుఅవసర మగుచున్నది. ఇంతేగాక ఈదేశముల ప్రభుత్వములు ఆయుధములను సేనలను ఎక్కువచేయుచల పెట్టియున్నది అయితే ఈసమాచారాన్ని బైటపెట్టుటలేదు. కారణమేమనగా ముఖ్యంగా జర్మనీదేశం వంటరి హిట్లరుబోటివాని నాయకత్వంలో యుద్ధపరికరాలను ఎక్కువచేసికొనుచున్నాడని తెలిసినచో బ్రిటిషుదేశంలో జర్మనికి అప్పు పుట్టకపోవచ్చునని ఆజర్మనికిభయం. ఇదివరకు ఇండియాలో సావానికి జర్మన్యప్రయత్నించుచు బ్రిటిషు వారితో పోటీచేసి యుండుట ఐరోపామహా సంగ్రామానికి ఒకకారణంకదా

ఆస్ట్రియాకు ౨౦౦౦౦౦౦ పౌనులుకావలెనట. అందులో బ్రిటిషు దేశమునుండి ౧౦౦౦౦౦౦ పౌనులు పొందగోరుచున్నారు. ఇదివరకు బ్రిటిషువారు జర్మనికి ఎన్నియో నాణెలు అప్పులిచ్చియుండిరి [illegible] తీర్చబడలేదు. జర్మని ఈసారితనకు కావలసినద్రవ్యాన్ని బ్యాంకులద్వారా పొందదలచియున్నది అయితే ద్రవ్యము లండనునుండి బైల్లనుకుపోవుటకు [illegible] బ్రిటిషుఆర్థికమంత్రి అనుమతిఅవసరము అయన యిప్పుడు అనుమతియిచ్చుటకు సిద్ధముగలేడు [illegible] చెప్పుచున్నారు [illegible] బ్రిటిషువారు. ఇప్పుడు [illegible] అప్పుతో అర్థికపుస్థితి [illegible] మంచిస్థితి [illegible] బ్రిటిషువారిఅప్పులన్నిటను తీర్చవేయుగలము [illegible] బ్రిటిషుప్రభుత్వము వారుఅప్పు దొరకని [illegible] జర్మని అమెరికాలో అప్పుగైకొనవలసినట్లేర్పడినది అమెరికా ఏమిచేయునో చూడవలె.

బెజవాడలో నైజాం పోలీసుల సభ

బ్రిటిషు యిండియాకును నైజాం రాష్ట్రమునకును బెజవాడ సరిహద్దులోనున్నది. బ్రిటిషుయిండియాలో నేరము చేసినకొందరు నిజాం రాష్ట్రములోనికివచ్చి దాగుకొనవచ్చును. అట్లే నిజాంరాష్ట్రములో తప్పుచేసికొందరు బ్రిటిషు యిండియాలో దాగుకొనవచ్చును. ఇట్టినేరస్థుల పట్టుకొని శిక్షపాలుచేయుటకు మంచిమార్గమేమిటి అను విషయమును గూర్చియు; బ్రిటిషువెుకలాయి పరిహద్దులలో నేరముచేయువారి విషయము ఏరులాగా పోలీసులు ఏటిచర్య గైకొనవలెనో ఆ విషయమును గూర్చియు—ఆలోచించుటకై "సరిహద్దు మహాసభ"యను పేరుతో సెప్టంబరు ౨౧వ తేదినాడు బెజవాడ పోలీసుస్టేషనులో బ్రిటిషు యిండియా జిల్లాపోలీసు సూపరింటెండెంట్లయొక్కయు, నైజాం యిలాకా జిల్లాపోలీసు మొహతెమీముల యొక్కయు సభయొకటి జరిగినది. బ్రిటిషు యిలాకాలో ఉత్తరపు రేంజిపోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టరు జనరలుగారు అధ్యక్షత వహించిరి. వారికి సి. వెండిల్ ముఖ్యముగా వారాలోచించిన విషయము సరిహద్దులో నుండు నేరస్థులను పట్టుకొను విషయమున రెండుయిలాకాల పోలీసులును ఒకరికొకరు తోడ్పడు విధమెట్లు అనునది

ఇండియాలో విషవాయు ప్రవేశమునకై కుట్ర

ఒక అమెరికా గ్రంథకారిణి అందు చేరియుండునట

అమెరికాదేశముయొక్క ప్రధాననగరమగు వాషింగ్టనులో సెనేటువారు (శాసనసభలో రెండవశాఖ) మందుసామానుల విషయమై ఒకవిచారణ సలుపుచున్నారు అందు ఒక చిత్రవిషయము. సెప్టంబరు ౨౧వ తేదినాటి విచారణలో బైటపడినది అచిత్రమిది ఒక అమెరికా దేశీయురాలు—ఆమె యిండియానుగూర్చి ఒకపుస్తకమును వ్రాసినదట—ఆమె విషవాయువు తయారుచేయు ఒకఅమెరికా కంపెనీకి యిండియాలో యీసంవత్సరమును విషవాయువును ప్రవేశపెట్టుటయందు తోడ్పడినదట. సెనేటుశాసనసభలో ఒకసభ్యుడగు హోమర్ బోనుగారు "హెంకాల్" అనుపేరుగల గ్రంథకర్త్రిపై యీనేరము మోపిరి. "ఇండియాలో అనేకసంఘములు వున్నవి. అట్టివారిపై విషవాయుప్రయోగమును ఎటు వెయవలసినది చెప్పువిషయము" ఆయమ్మ సహాయము చేయుటకు ఒప్పుకొన్నదని ఆసెనేటరు చెప్పెను దీనికి రుజువుగా ఆయన విషవాయువును తయారుచేయు ఆకంపెనీకి ప్రపంచములో వంతటనుగల ఏజంట్లపేర్లలో ఆమె పేరును చూపెను.

ఆకంపెని అధ్యక్షుడు ఆమె నిజమైనఏజంటుకాదనియు జీతములేదనియు, ఇండియాలో ప్రజల అశాంతిని అణచివేయు నుద్దేశ్యముతో ఆమె యిండియాలో విషవాయువును ప్రవేశపెట్టదలచెనేగాని చేసికొందనియు ఆకంపెనిఅధ్యక్షుడు జవాబిచ్చెను. ఆఖరుకు వివరములు తెలిసికొనగా మన యిండియాను పరిపాలించు ఆంగ్లేయజాతికి చెంది యిండియాతప్పులని పనిచేసిన ఒక ఆంగ్లేయునికి ఆమెభార్య.

ఆనీ మహాత్ములకు ఒడంబడిక

వార్ధా; సెప్టెంబరు ౨౦:—

ఆసెంబ్లీకి అభ్యర్థులను నిలుపుటనుగూర్చి సేఠు అనీగారు మహాత్మునితో సంభాషించి, మహాత్ముడును అనీగారును సంతకములుచేసి ఒకప్రకటనను విలేఖరులకిచ్చిరి. "కాంగ్రెసువారును నేషనలిస్టు పార్టీవారును నిలిపిన అభ్యర్థులలో ఎవరు ఎన్నికలలో నెగ్గుటకు ఎక్కువఅవకాశములుకలవో, వారినే అభ్యర్థులుగా స్థిరపరుపవలెనని మేమంగీకరించితిమి. మేమిద్దరమును స్నేహభావముతో నిట్టుల నిర్ణయించలేము. కాంగ్రెసువారిలో పోటీని తొలగించుటయే మాఉద్దేశము" అని వీరిద్దరును వ్యక్తిపరముగా ప్రకటించిరి

(౬ వ పేజీ తరువాయి)

మెదకు సుబేదారుగారికి

మెదకు సుబేదారుగారికి ఉద్యోగకాలము పొడిగింపబడినందున నగర అబాన్ నాడు వీరి కార్యాలయోద్యోగులకు సె లవు దొరికినది వీరుపుష్పహారాలంకృతులు గావింపబడిరి

జబాలదానీపరీక్షలో కృతార్థుల పేర్లు

ఈ జబాలా దాని పరీక్షలో ఈ క్రిందివారు గెలుపొందిరి —

౧ శేషాచారిగారు (ఉర్దూ)
౨ రంగనాథరావు జోషి గారు ,,
౩ పాండురంగరావు పావనూరుగారు ,,
౪ మా అబ్దుల్ వహాబు సాః (కన్నడము)
౫ మా సయ్యదు హబీబుఅలి సాః (తెలుగు)
౬ మా ఖమర్ద్దీన్ సాః
౭ యం వి యల్ నరసింహారావుగారు (ఉర్దూ)

ఉస్మానియా పట్టభద్రులసంఘము సభ

ఈ సంఘము తారీఖు ౨ అబాన్ నాడు జరిగినది. ముందుసంవత్సరముకొరకు ఈ క్రిందివారు ఎన్నుకొనబడిరి.

౧ నవాబ్ ఫఖ్రియార్ జంగ్ బహద్దరు — అధ్యక్షుడు
౨ రాయ్ మురళీ మోహన్ లాల్ గారు — ఉపాధ్యక్షుడు
౩ మహమ్మదలి సాః — కోశాధిపతి
౪ పూర్వమున్న వారే కార్యదర్శిగా పనిచేసెదరు
౫ మ రహమతుల్లా సాః — సహకార్యదర్శి

ఈ క్రిందివారు కౌన్సేలు మెంబర్లుగ ఎన్నుకొనబడిరి,

౧. నవాబ్ మీరు మహమదల్లిఖాన్ సాః — జాగీరుదారు
౨ మ కరీముద్దీను సాః అన్సారం బి ఏ ఎల్ ఎల్ బి, హైకోర్టు వకీలు
౩ మిర్జాఘకూరీ బేగు సాః బి ఏ, ఎల్ ఎల్. బి హైకోర్టు వకీలు
౪ అబ్దుల్ మజీదు సాః సిద్దీకీ ఎం ఏ ఎల్. ఎల్ బి ప్రొఫెసరు ఉస్మానియా కలాశాల
౫ మ. గౌసు సాః ఎం ఏ ఎల్ ఎల్, బి,
౬ వేంకటరావుగారు బి ఏ

వానియంబాడీ రాయబారము

"వానియంబాడీ" అనునది అరవదేశములోని యొక ప్రదేశము. అచ్చట మహమ్మదీయుల పాఠశాలకు నిజాంప్రభుత్వమువారు ద్రవ్యసహాయము చేయుచున్నారు అచ్చటివారి రాయబారమొకటి మననగరమునకువచ్చినది. వీరికి నవాబ్ లుత్ఫుద్దౌలాబహద్దరుగారు విందుచేసిరి వీరుబహుశా తమ పాఠశాలకు ద్రవ్యసహాయము నర్థై వచ్చియుందురు. వీరికి అనేకులు విందులు చేయుచున్నారు.

గౌ. రసిడెంటుగారు

౧౫ అబాన్ నాడు శ్రీవారు హైదరాబాదుశాఖమ్యూజియములు చేయుటకై సాలారుజంగు బహద్దరుల అనుగంటలవరకుండిరి తరువాత దీవానిదప్తరము నకువెళ్లి పూర్వపు కాగితములు కొన్ని చూచిరి

అనాడే శ్రీవారు ఉస్మానియా వైద్యశాలకువెళ్లి ౧౦ నుండి ౧౧ గంటలవరకు అక్కడి ఏర్పాటుల నవలోకించిరి

ఉస్మానియా విశ్వవిద్యాలయము తెలుగు మండలి ప్రథమ వార్షికోత్సవము

(స్వకీయవిలేఖరి)

౧౩౪౩ అబాన్ ౧౫ గురువారము సాయంకాలము నాలుగున్నర గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుమండలి ప్రథమ వార్షికోత్సవము బహువైభవముగ జరిగినది శ్రీయుత బూర్గుల రామకృష్ణరావు బి.ఏ ఎల్ ఎల్ బి గారు అధ్యక్షత వహించిరి

నాటిసభను ప్రారంభించుచు, ప్రిన్సిపల్ అబ్దుల్ రహిమాన్ ఖాన్ [illegible] మొట్టమొదలుకొంచెముగ మాటాడిరి శ్రీవారు [illegible] వరంగల్లు కళాశాలయందుమగల వివిధసంస్థలను [illegible] "తెలుగుమండలి" చేయుచున్నపనిని ప్రశంసించిరి నాటిసభ జయప్రదముగ ముగియుగాక యని యాశీర్వదించుచు ప్రిన్సిపల్ గారు తమ ప్రారంభోపన్యాసము ముగించిరి

పిమ్మట ప్రొఫెసరు రాయప్రోలు సుబ్బారావుగారు శ్రీబూర్గుల రామకృష్ణరావుగారిని అధ్యక్షత వహించవలసినది గాకోరిరి, శ్రీరామకృష్ణరావుగారు అధ్యక్షతవహించి ప్రారంభోపన్యాసమును గావించుచు, విద్యార్థులకు పండితులతో కలసికట్టి సాహచర్యము కలిగించినందులకు తెలుగుమండలివారికి ధన్యవాదములు సమర్పించిరి

కార్యక్రమమునందు మొట్టమొదటిది దైవ ప్రార్థన. తరువాత మండలికార్యదర్శి మండలినివేదికను చదివిరి. నివేదిక అంత యుత్సాహాకరముగా నుండి యుండలేదు. సంవత్సరము ధ్యమున నాలుగుసభలుజరిగినవి ఒకలిఖితమాసపత్రికను నడుపప్రయత్నించిరిగాని సభ్యుల ఉదాసీనభావముచే పత్రికనడుపలేదు. చిరిదాలుపరిగా వనూలుకాలేదు. ఇవియే నివేదిక సారాంశములు.

అటుపిమ్మట విద్వాన్ సరిపెల్లి విశ్వనాథశాస్త్రి ఎం ఏ.గారు (నిజాం కాలేజి పండితులు) మహాగంభీరమగు సారస్వతోపన్యాసమును సుమారొక గంటకాలమొసంగిరి శ్రీవారియుపన్యాసము సంస్కృతాంధ్రాంగ్లముల భావతత్వమును వారికి కల్పించిన పట్టుదలను సారస్వత వివేచన విధమును విపులముగా విశదపరచెను. పూర్వకవిత్వము, నవ్యకవిత వీటి నిరూపించిన పూర్వపక్ష సిద్ధాంతములతో నిరుగుల తర్కబద్ధముగనుండెను. పాశ్చాత్య విద్వాంసులయొక్కయు, సంస్కృతాంధ్ర పండితులయొక్కయు, భావకవులయొక్కయు భావములను సోదాహరణముగా జర్చించిరి

తరువాతమాణిక్యరావుయొగ్యదిగారు మాతృభాషనుగూర్చి చక్కని యుపన్యాసము గావించిరి సందర్భానుసారముగా నిజాము రాష్ట్రముయొక్క విద్యా, చరిత్రమును గూర్చి సవరించిరి

కార్యక్రమమునందలి దిపటివిషయము ప్రహసనప్రదర్శనము ఇదియొక "కంట్రాక్టుడ్రామా" అనగా ఎవరోయొకరు నాటకపేలనములను కంట్రాక్టుకుతీసికొని అయూరిన్ని యొకరిని ఈయూరినుండియొకరినిన్ని పల్లెటూళ్ళనుండి పలువురనురప్పించి నేసెడి నాటకము, ఈనటకులలో నొకరితో నొకరికి పరిచయముండదు వీరు నాటకరంగముమీద నిలవబడి సందర్భమున్నను లేకున్నను [illegible] పఠించుట నాటకకళ [illegible] దో యీ ప్రహసనము [illegible]

వీరువారు కొనిపది [illegible] రాముడు విశ్వామిత్ర [illegible] ము ప్రదర్శింపబడినది. ఈ [illegible] మొదటినుండి చివరకు కడుపు [illegible] నాటకము షిస్పడునుచూచియు [illegible] ఒకరంగముకూడ ప్రదర్శింపబడినది [illegible]

అప్పటికప్పుడే నిర్ణీతులైన పరి [illegible] ధారి నటనమునకు మెచ్చుకొనిరి, గిరీశము [illegible] మును పత్రికను ఇచ్చుటచేను [illegible] బి.ఏ.రా [illegible] యవిద్యార్థి మెచ్చుండెను కార్యదర్శిగారి కిని

అధ్యక్షులవారు శ్రీరా [illegible] గారి [illegible] క్కగ వ్యాఖ్యానముచేసి సాహిత్య సంబంధ ప్రశ్నములను విశదపరిచిరి నిజాము రాష్ట్రదేశము ప్రస్తుతస్థితిని వివరించి, విద్యార్థులు దేశోద్ధరణకు ప్రాణములనుకని ఉద్బోధించిరి —

ప్రొఫెసరు సుబ్బారావుగారు అధ్యక్షునకు వందనము లర్పించుచు, తెలుగుమండలి యుద్దేశములను [illegible] కాంటినెంటల్ పద్ధతుల పై నడుపుచున్న విధానమును గ [illegible] ఉపన్యాసకులకును సభాసదులకును వందనము ల [illegible]

మండలిపక్షమున ఒకవిద్యార్థి అందరకు కృతజ్ఞతావందనము సమర్పించెను. ఈప్రహసన ప్రదర్శనము యుచేయుటలో మిక్కిలి తోడ్పడిన రెడ్డిబోర్డింగు వారి వాయా ధ్యాపకులగు శ్రీయుత వేంకటరామారావు గారికిని వందనములర్పించెను, సభరాత్రి ఎనిమిదిగంటలకు ముగిసెను.

[illegible] కవిత్వముతో [illegible] వెల్లడించు [illegible] నాటకమును [illegible] గిరీశం [illegible] గారికి మండలి [illegible] మహాప్రతి [illegible] ఉపన్యాసము [illegible] భాషోద్ధరణ [illegible] వందనము [illegible] వివరించిరి [illegible] కృతజ్ఞతా [illegible]

సంస్థాన వార్తలు

జూదముపై బరోడాపోలీసులకఠినదృష్టి

బరోడాలో యిప్పుడు పోలీసులు జూదమాడువారిని కఠినముగా అణచుచున్నారు వ్యసనములలో నొకటియగు దీనిని పూర్తిగా నిర్మూలించివేయవలెనని పోలీసువారు సంకల్పించుకొనియున్నారు బొంబాయిలో ,బొంబాయిక్రానికలు" పత్రికయొక్క సంపాదకుడగు హార్నిమనుగారి ప్రచారము గుజరాతు రాష్ట్రమంతటను జాడ గాంధ్రిషనిని అరికట్టనము జేసినదని పలువురుతలచుచున్నారు

కాశీరాజాగారి దత్తపుత్రుడు

కాశీరాజాగారు దత్తస్వీకారముచేసికొన్నారు ఆసందర్భమున దత్తస్వీకృతుడగు యువరాజును, కాశీరాజును కాశీలోపండితులు సెప్టెంబరు ౧౯ వ తేదివాటి రాజసభలో ఆశీర్వదించిరి

గొప్పనటునికి తిరువాన్కూరు ఆహ్వానము

ఉదయశంకరుడు భారతజాతీయనాట్యమును ఆనేక పాశ్చాత్యదేశములయందు చూపి గొప్పపేరుపొందిన నటుడు ఇతడు శివునినాట్యమును ప్రదర్శించినపుడు ప్రేక్షకులందరు తన్మయత్వముచెందురు ఇతడు కొన్నినెలల క్రిందట భారతదేశమునకు తిరిగివచ్చి తననాట్యములను బొంబాయికలకత్తాలలో ప్రదర్శించి ఆ నేకులను సంతోషపెట్టెను. వారిప్పుడు తిరువాన్కూరు మహారాజాగారు ఆహ్వానించినారు ఉదయశంకరుడు దక్షిణహిందూస్థానమందలి నాట్యవిశేషములను ఆసమయమున అభ్యసింపగలడు

తిరువాన్కూరులో రాజకీయాందోళన

తిరువాన్కూరు సంస్థానమందు ఇషావాసంఘములు చేసిన యస్ డి పి యోగం అను సంస్థకలదు ఇది శాసనసభలవిషయమున యిప్పుడా రాష్ట్రములోయుండు ప్రాతినిధ్యవిధానము తృప్తికరముగలేదనియు, కాబట్టి ప్రస్తుతశాసనసభలను రద్దుచేసి అన్ని సంఘములవారికిని ప్రాతినిధ్యము గలుగు యోగ్యవిధానముప్రకారము తిరిగి క్రొత్త శాసనసభ ఏర్పడవలయునని యీయువారుఆందోళనచేయుచున్నారు తిరువాన్కూరుసంస్థానములో క్రొత్త సంస్కరణములు అమలుకువచ్చి ఒకసంవత్సరమైనదో లేదో యింతలోనే శాసనసభను తీసివేయుట మహారాజాగారి ప్రభుత్వమునకు తలవంపుగలుగజేసినట్లగునని మరి కొందరు తలచుట చేతను బ్రాహ్మణులమువారందరు ఒకపక్షముగచేరి యస్ యన్ డి పి యోగం అను సంస్థను ఎదిరింపగలుచున్నారు

వర్షమును కురిపించు యంత్రము

కనడాదేశములో అంటేరియోలో బ్రాంట్ఫర్డు అను పట్టణమునందు ఫ్రాంకుక్లార్కు అనునతడు ౧౫ యేండ్లనుండి పరిశోధనలుచేసిచేసి యిపుడు ఎప్పుడేయిట్టివృ కావలెనన్న అట్టిఋతువును కలిగించు యంత్రమును కనిపెట్టినాడు దానిపేరు కాలమాన యంత్రము (వెదర్ మెషీన్) చాలతీగలు ఒక ప్యాకేజిపెట్టెలోనున్నవి ఆయంత్రము ఒక అద్భుతపేటికలో నుండును అదిచాల తేలికగనుండును రేడియో యంత్రము వలెనిది సంగీతమునుగూడ వినిపించును ఈ యంత్రము యొక్క సహాయమువలన కావలసినప్పుడు వర్షము కురియును,ఎండ కావలసినప్పుడు ఎండకాయును ఈ యంత్రముతో అఘ్రాంకుక్లార్కు నాలుగుగంటలసేపు వర్షము కురిపించెను

వింతలు, విశేషములు

ఆకాశములో సేద్యము, భూమిపై పంట

ఇప్పుడు సేద్యములో ఒక క్రొత్తపద్ధతి రష్యాదేశములో ఎక్కువగ ఆదరము పొందియున్నది రష్యా దేశమునకు ప్రాత పద్ధతులు కొంతమాత్రము గాని రుచించవు. అన్ని ప్రాత పద్ధతులకును వాటికంటె ఎక్కువ లాభకరములగు క్రొత్త పద్ధతులను అవలంబించుటయందు ఆదేశము వారికి పట్టుదల యెక్కువ ఆదేశమందు యిప్పుడు [illegible]యముగాంచిన సర్వసాధారణమైన క్రొత్తపద్ధతి యేమనగా విమానములలో ఆకాశమునుండి విత్తనములు చల్లుట ౧౯౩౦ వ సంవత్సరములో అనగా యిప్పటికి 3 ఏండ్లక్రింద ఈపద్ధతి రష్యాలో మొదటిసారి పరీక్షించబడెను అప్పుడు ౧౦ వేల ఎకరములలో అట్లు చేయబడెను ఈసారి మొన్న ఏసంవత్సరములో ఈపద్ధతి ౧౦ ల[illegible] ఎకరములలో నవలంబించబడినది ఈపద్ధతి ప్రకారము విత్తుటవలన చేతులతో చల్లినప్పటికంటె ఫలితము మాటికి పదివంతులు తక్కువయని తేలినది అయినను రష్యాలో భూములు ఇతర దేశములలోవలెగాక పెద్ద పెద్దవిగ నుండుటవల్ల విమానములమీదనుంచి విత్తనములు చల్లినను రష్యావారి సేద్యము చౌకగానే యున్నది

అగ్గిపెట్టెలు ప్రోగుచేయువాడు

లార్డు కిచనరు అనుపేరు ప్రపంచమునకు తెలిసియుండును ఆయన గత ఐరోపా మహాయుద్ధములో యుద్ధకార్య[illegible] సేవలను నడిపించియుండెను. ఆయన అప్పుడు యిండియాకు సేనానాయకుడుగా నుండెను ఆయన అల్లుడు మేజర్ హ్యాట్ ఆ బెకెట్ అనువరుడుగూడ మంచియుద్ధ వీరుడే. ఇప్పుడీయనను గూర్చిన చిత్రమేమనగా — అక్సుఫర్డులో (ఇంగ్లాండు దేశమున) ఆయన ఒక పత్రికను పెట్టియున్నాడు. అక్కడ మూడుగదులనిండుగ ఆయన ఎక్కడెక్కడినో సంపాదించిన అగ్గిపెట్టెలు వరుసగా పేర్చబడియున్నవి ఎందుకో యిట్లు పేర్చుట!

తలమీద కొమ్ముగల బిడ్డ

సెప్టెంబరు ౧౧వ తేదివాడు కొట్యాంలో మార్కెట్టు వద్ద నివసించు ఒక కోరవ స్త్రీకి ఒక చిత్రమైన శిశువు పుట్టెను ఆశిశువుయొక్క తలమీద ఒక అడుగుపొడుగుగల మాంసపు కొమ్మున్నది శిశువు ఏడ్చినప్పుడు అది కదలి [illegible] చుట్టుకొనుచుండెను [illegible] కొట్యాంజిల్లా ప్రధాన వైద్యాధికారి ఆశిశువు తలపైనుండు కొమ్మును కోసివేయగా [illegible] ఒక గంటలోనే ఆశిశువు మరణించెను

శ్రీరాములవారి నాణెములు

మదరాసు రాష్ట్రమందలి వెల్లూరుజిల్లాలో తలమంచి యను గ్రామములో ఒక గొల్లవానికి శ్రీరామప్రతిమ చెక్కబడియున్న బంగారునాణెములు తొమ్మిదిగల పెట్టె యొకటి దొరకినదట అప్పటికి శ్రీరాముడు ఒక చారిత్రక పురుషుడా? లేక రామాయణ శ్రీరాముడు వేరు, ఈ ప్రతిమ శ్రీరాముడు వేరా? లేక ఏరాజైనను తనవాణెములకు రామప్రతిమను మోహరుగా ఉపయోగించియుండెనా? ఈ అంశములన్నియు యిపుడు ఆలోచించి పరిష్కారము చేయవలసినవి

కొఱుకుపుండుకు క్రొత్తమందు

జర్మనీలో డాక్టరు డబ్ల్యు. వాన్ బ్రెహ్మర్ అనువారు కొఱుకుపుండుయొక్క కారణమును, దానికి నివారణౌషధమును కనుగొనువారు వారు పదేండ్లనుండి పడిన శ్రమ కిదిఫలితము. ఈకొఱుకుపుండుపురుగులను వారి ప్రతివారి శరీరములో నెత్తురు కణములలో నుండునని, శరీరములో ఉండవలసినంత దానికంటె ఎక్కువ క్షార పదార్థమేర్పడినప్పుడు ఈ కొఱుకుపుండు [illegible] ఉద్రేకముకలుగునవియు అదాక్టరు కనిపెట్టినాడు. [illegible] కాలము వరకు ఆ క్రిములను నెత్తురు కణములనుండి విడదీ[illegible] ఎవరికిగాని సాధ్యము కాకుండెను [illegible] కొఱుకుపుండును [illegible] క్రిమిశోధన [illegible] ప్రదముగాలేదు. వారు ఈకొఱుకుపుండు నివారణను యిప్పుడు ప్లేగునివారణకు టీకాలువేయు పద్ధతివలె ఒక పద్ధతిని కనిపెట్టినారు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్,

హైదరాబాదు - దక్కన్.

అన్ని తరగతుల స్త్రీల సౌకర్యార్థము మేము తగిన అర్హతగల అధికారిణియొక్క నిగ రాని క్రింద అమర్చ్య మంచివర్దా యేర్పాటులతో స్త్రీశాఖ నొకదానిని ప్రారంభించినాము. తమ సొంత బ్యాంకింగు వ్యవహారమును స్వయముగా జరుపుకొనదలచియు, తగిన సౌకర్యములు లేనందు వల్ల అట్లు జరుపుకొనజాలని హైదరాబాదు స్త్రీలు యిప్పుడు ఈశాఖద్వారా తమ ధన వ్యవహార ములను త్వరగాను, సుఖముగాను జరుపుకొనవచ్చును. మేము చేసిన ఈ క్రొత్త యేర్పాటు హైద్రాబాదులో ఇంతవరకెన్నడుగాని చేయబడనట్టిది. అన్ని తెగల స్త్రీలు వారికి మేము చేయ దలచిన సహాయమునకు మక్కువలను అభిమానించి ఈ విషయములో మా సేవవలన లాభము పొందెదర గాక.

పాలిసీలు హాలీనాణెములో నివ్వబడును

స్టార్ 'పాలిసీలు రద్దుకాజాలవు. పట్టాలు హాలీలో జారీచేయ బడును. అపాయకాల విస్తరణ, ఆకస్మికప్రమాద మరణము వలన రెండింతబలాభము, శాశ్వత అశక్తతలాభములు, సర శమైన పరెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన బోనసులు యింకను మెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూరెన్సు

కంపెనీలిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి — హనుమకొండ(దక్కను)

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్
c/o గోలకొండ పత్రిక

—చదువుకొన్న ఏజంట్లు కావలెను—

అపాయసూచన

అన్నముమీద అహితవు, అజీర్తి, చిరాకు, మలబద్ధకము, వీర్యనష్టము మొదలగు లక్షణములు ప్రాణోపద్రవకరమగు శత్రువు నీమీద వచ్చి పడుచున్నదని తెలుపు,

అపాయసూచనలు

వయివ్యాధులలో దేనిచేతైన బాధపడు దురదృష్టము నీకు తటస్థించినచో జగత్ప్రసిద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి నిన్నును, నీకుటుంబమును, నీదేశమును కాపాడుకొనుము.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,
౨౬, బ్రాడ్వే, మద్రాసు.

ప్రకటన.

యిందుమూలముగా మీకు తెలియజేయునది యేమనగా జి. సత్యనారాయణగారు, స్పెషల్ రిప్రజెంటెటివ్, సికంద్రాబాద్. వారిని కంపెనీ సెర్విసెస్‌నుంచి ౧౯-౭-౩౮ నుంచి తీసివేయడమైనది గనుక కంపెనీ సంబంధమైన వ్యవహారములు వారితో జరుపుటగాని, కంపెనీ సంబంధమైన ద్రవ్యము వారికి యిచ్చుటకాని చేయకూడదు.

బి. నరసింహం,
మేనేజరు.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రం

హిందువుల పండుగలు
ఉచ్ఛల విషాదనాటకవ
శిశురక్షణ
కృష్ణార్జున సంవాదము
సంఘోద్ధరణ
కర్నూలురాజ వం
కృష్ణాలహరి
సుధాలహరి
జీడికంటిరా
బహ్మనరసి
తిప్పన
రఘు
చారు
పంచము
హాలీకల్దా
కొల్లు కుబా
ప్రాంసరీనోట్ల

గోల

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలీపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు

సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము,

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము రు ౧౦,౦౦,౦౦౦

(ఇవి వాటా 1 కి రు 100 చొ॥ 10,000 వాటాలుగ విభజించబడినవి)

జారీచేయబడిన మూలధనము	రు ౧,౫౧,౦౦౦
చందావేయబడిన మూలధనము	రు ౧,౩౫,౪౦౦
వసూలుచేయబడిన మూలధనము	రు ౧ ౧౯,౩౫౦

ప్రస్తుతము జారీచేసిన మూలధనము రు ౭,౪౯,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧ కి ప్రస్తుతము వసూలుచేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.

అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము	[illegible]
అల్లాటుమెంటు చేసిన మూడు నెలలలోగా యివ్వవలసిన మొత్తము	౩౦
తరువాత ఆరు నెలలలోగా యివ్వవలసినది	౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరములు జయప్రదముగా పనిచేసిన మీదట [illegible] రిజర్వుబ్యాంకు షెడ్యూలులో మెంబరుగా చేరుటకును, ఆంధ్రదేశమంతటను యింకను ముఖ్యపట్టణములలో బ్రాంచీలను స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కలుగజేయుటకును మూలధనము హెచ్చుచేయుట అవసరమైనది. ఇట్టి అవకాశమును ఆంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొని వాటాలను విరివిగా కొనగోరుచున్నాము

ఈ బ్యాంకు యింతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

వివరములు ప్రాస్పెక్టస్సు, అప్లికేషను ఫారములు కావలసినవారు హెడ్డుఆఫీసునకుగాని బ్రాంచీలకుగాని, వ్రాసిన బడయగలరు.

అక్టోబరు మొదటి తేదిలోగానే టికెట్లు కొనవలెను. మీరిన టికెట్లు దొరకవు.

పరమానంద సికింద్రాబాదు మైసూరుదశరా స్పెషలు ట్రైయిను

త్వరపడండి!

అలక్ష్యము అకార్యంగము!

సదా ప్రయాణము చేయువారికిని, క్రొత్త ప్రదేశములు చూచువారికిని, అట్టి విద్యార్థులకును, యాత్రికులకును వారు గొన నేల సర్వులకును మైసూరును అచ్చటి దశరపండుగ మహోత్సవము చూచుటకును కావేరినదియొక్క కన్నాంబాడి, మెట్టూరు ప్రాజెక్టుల చూచుటకును యిది కోరిపెట్టిన సమయము తక్కువడబ్బుతో ఒక్కువసుఖముతో నిశ్చింతముగ నిగి ప్రయాణముచేయుటకు అనుకూలముకలదు. కావున పరమానంద్ సికింద్రాబాదు మైసూరుదశరా ప్రయాణీకుల స్పెషల్ ట్రైయినుకు రావలయునని కోరుచున్నాము

ఈ మహోపంధకరమగు ప్రయాణము చారిత్రాత్మకమైనదనియు, మతసంబంధమైనదనియు, విద్యాసంబంధమైనదియు వృత్తి సంబంధమైనదియు నైయున్నది ఏలయనగ బేలూరు, హాలెబీడు ప్రదేశములలోనున్న కెదారేశ్వరునియొక్కయు హొయశలేశ్వరునియొక్కయు దేవాలయములు అందలి చిత్రవిచిత్రమైన వర్ణింపతరముకాని, శిల్పకళలు చూడగలము, రామానుజాచార్యులవారు వైష్ణవ మతోద్ధారకులు వారునివసించియున్న మేలుకోటను జైనమతస్థులకు ముఖ్యమైన శ్రవణబెలుగొల అచ్చటయుండు ౫౭ అడుగులఎత్తుగల శిలావిగ్రహమును శ్రీరంగపట్టణమువనుండు శ్రీరంగనాథుని దేవాలయమును టిప్పుయొక్క దరియా దౌలతులను వేసవిగృహము చూసెదము మరి కోలారు బంగారుగనులు శివసముద్ర జలపాతము అచ్చటనుండు విద్యుచ్ఛక్తి కర్మాగారము చూచుటకు కన్నుల కింపుగానుండును ఇంకను మైసూరునందు జరుగు దశరామహోత్సవము అద్భుతము ఉత్సవమునుగురించి ఎంతవర్ణించినను కొనవనే అఖిలభారత వస్తుప్రదర్శనము కడురమణీయము చాలా ప్రసిద్ధికెక్కిన కృష్ణరాజసాగరము, ఇర్విన్ కనాల్ (Terrace Gardens) అనగా మెట్లకలెతుంపు తోటలు చూడ చాల మనోరంజనీయము మరి ప్రపంచమునందున్న ప్రాజెక్టులలో నన్నిటికంటె మహోన్నతమైన మెట్టూరుప్రాజెక్టు ధ్వరావతి అయిరను వస్తున్న, హంపి విరూపాక్షమును చూడగలరు యీపై చెప్పబడిన స్థలములన్నియు చూచుటను రైలున ౧౫౦౦ మైళ్ళు ప్రయాణము చేయవలెను యీప్రయాణమునకును వీటినన్నిటిని చూచుటకును ౧౫ దినములుపట్టును. ఒకవేళ హెచ్చిన హెచ్చును తగ్గిన తగ్గును

౩ వ తరగతి	రూ	౫౫	రెండుపూటల భోజనము శాఖాహారములతో,
౨ వ తరగతి	రూ	౧౨౦	కాఫీఫలహారములతో సహా

యీ స్పెషల్ ట్రైయిను సికింద్రాబాదునుండి అక్టోబరు ౧౧ వ తేది ప్రొద్దునవదలి మరి అక్టోబరు ౨౫ వ తేదికైన లేక ఒకదినం ఇంచుమించుగా సికింద్రాబాదు చేరును ఈసంచారమందు అభిలాషకలవారు ఈ స్పెషలుచేరి మమ్ముల కృతార్థుల కావించెదరని ప్రార్థించుచున్నాము వివరములు తెలియగోరు ప్రయాణీకులు క్రిందివారివలన తెలిసికొనవచ్చును —

యస్ పి రావు, ఆర్గనైజర్ C/o గోల్కొండ పత్రిక ఆఫసు, తూర్పుబజారు హైదరాబాదు-దక్కన్

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిష్ఇండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— "మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No N. 45

Reg. No. M. 2185

౩౦

STAMP

G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy